ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక -71 | బుధవారం 10 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +





మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715


### అవినీతిలో దూసుకెళ్తున్న

## మన భారత్

**అవినీతిలో..2021,22లో 85వ స్థానంలో వున్న భారత్... 2024కు 96 ర్యాంకులో నిలిచిన వైనం..**



**బాబ్‌జాన్, సీనియర్ పాత్రికేయులు**

మేక్ ఇన్ ఇండియా వస్తువులు అంతర్జాతీయ మార్కెట్‌లో దూసుకెళ్తాయో లేదో గానీ అవినీతిలో మాత్రం మన భారత్ దూసుకెళ్తున్నట్లు ట్రాన్స్‌పరెన్స్ ఇంటర్నేషనల్ 2024 నివేదికలు వెల్లడించాయి. దేశం దూసుకుపోతోంది, రాష్ట్రం వెలుగుతోంది అంటూ ఊదరగొట్టే నాయకులకు ఈవిషయం పట్టదేమో అనిపిస్తోంది. ప్రతి క్షణం గత పార్టీలు దేశాన్ని, రాష్ట్రాలను నాశనం చేశాయని చెప్పడం తప్పా అవినీతి నిర్మూలనపై ఏమీ పట్టనట్లు పాలకులు వ్యవహరిస్తుండటం గమనార్హం. అందుకు ముఖ్యంగా పాలకులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలూ దేశవ్యాప్తంగా లేకపోలేదు. ఓ సినిమాల్లో ప్రతి దానికీ లంచం..లంచం..లంచం అనే డైలాగ్ గుర్తుండేవుంటుంది. అదే విధంగా దేశంలో కూడా అవినీతి మర్రి ఊడల్లా పెరిగి పోతున్నప్పటికీ పాలకులకు మాత్రం ఏమీ పట్టదు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలను దుమ్మెత్తి పోయడం, పార్లమెంట సమావేశాల్లో స్వాంతంత్ర్యానికి ముందు జరిగిన విషయాలపై (మిగతా 2లో)

### రెవెన్యూ సేవలు

## మరింత సులభం



- రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు..
- ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే.. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి ..
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు..
- పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి..

**అమరావతి, డిసెంబర్ 9 :**

రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగు తున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు (మిగతా 2లో)

### భారత్ లో మైక్రోసాఫ్ట్

## భారీ పెట్టుబడులు

**భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి**

**మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన**

**ప్రధానితో భేటీలో పలు అంశాలపై చర్చ**

**స్వాగతించిన ప్రధాని మోడీ**



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 9 :**

మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు (మిగతా 2లో)

## పట్టాలపైకి వందే భారత్ స్లీపర్

- మేక్ ఇన్ ఇండియా వందేభారత్ స్లీపర్ రైలు సిద్ధం..
- డిసెంబర్ 25న తొలి వందేభారత్ స్లీపర్ ప్రారంభం..
- తొలి స్లీపర్ రైలు ఢిల్లీ పాట్నా మధ్య ...
- తెలుగు రాష్ట్రాలకూ ఈ అవకాశం ..
- సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ, విజయవాడ నుంచి అయోధ్యకు ..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 9 :**

రైల్వే శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఎంతో కాలంగా వేచి చూస్తున్న వందేభారత్ స్లీపర్ పట్టాలు ఎక్కేందుకు ముహూర్తం ఖరారైంది. అధునాతన సౌకర్యాలు.. భద్రతా పరంగా పూర్తి సౌకర్యవంతం గా తీర్చి దిద్దిన మేకిన్ ఇండియా రైలుగా వందేభారత్ స్లీపర్ సిద్ధమైంది. దశల వారీగా దేశ వ్యాప్తం గా విస్తరించేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. తొలి విడతలోనే తెలుగు రాష్ట్రాలకు వందేభారత్ స్లీపర్ ఖరారు కానుంది. ఈ మేరకు రైట్ సైతం ఆమోదించారు.భారతీయ రైల్వే అధునాతన సౌకర్యాలతో రూపకల్పన చేసిన వందేభారత్ స్లీపర్ పట్టాలు ఎక్కేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. డిసెంబర్ 25న తొలి వందేభారత్ స్లీపర్ ను ప్రారంభించే లా నిర్ణయం దాదాపు ఫైనల్ అయింది. 2019లో వందే భారత్ రైలు (మిగతా 2లో)

## ఓప్స్ ర్యాంప్ సీఈవోతో లోకేష్

- ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి..
- ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి..
- ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ
- విజయవంతంగా సాగుతున్న లోకేష్ అమెరికా పర్యటన..




**అమరావతి, డిసెంబర్ 9 :**

మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను (మిగతా 2లో)

## విశ్వాస ఘాతకుడు మోడీ

- స్వాతంత్య్ర ఉద్యమాన్ని, సమర యోధులను అవమానించడమే...
- బ్రిటీష్ పాలకులను వ్యతిరేకించినవారిలో బిజెపి వారున్నారా..?
- ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై ఏనాడైనా జాతీయ పతాకం ఎగిరిందా..?
- జాతీయ పతాకానికి ఏనాడైనా ఆర్ఎస్ఎస్ సెల్యూట్ చేసిందా..?
- నెహ్రూపై మోడీ చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపాటు..




**అమరావతి, డిసెంబర్ 9 :**

వందే మాతరం గీతం 150 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని పార్లమెంట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ప్రసంగం పట్ల ఏపీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఆ ప్రసంగంలో దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది- స్వాతంత్ర్య ఉద్యమాన్ని అవమానించినట్టేనని అన్నారు.జవహర్ లాల్ నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాస పాత్రుడు కాగా, సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనేనని వైఎస్ షర్మిల విమర్శించారు. దేశ మొదటి ప్రధానిపై మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమర యోధులను, దేశ చరిత్రను తీవ్రంగా అవమానించినట్లేనని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని ప్రధాని (మిగతా 2లో)

### భవానీ దీక్షలకు

## భారీ ఏర్పాట్లు



**విజయవాడ, డిసెంబర్ 9 :**

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లను దేవస్థానం ఉన్నతాదికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ..డిసెంబర్ 11వ తేదీన భవానీ భక్తుల దీక్ష విరమణ ప్రారంభమవు తుందన్నారు. ఇవి 15వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. ఏడాది దాదాపు 6 లక్షల మందికి పైగా భవానీలు వస్తారని అంచనా వేస్తున్నామని (మిగతా 2లో)

## అభివృద్ధికి భారీ ఊతం

**రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు**

**సిఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు**

**హైదరాబాద్, డిసెంబర్ 9 :**

తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. (మిగతా 2లో)



# అవినీతిలో దూసుకెళ్తున్న మన భారత్



(మొదటి పేజీ (తరువాయి)

చర్చలు చేబట్టి సమయం వృధా చేయడమే కాకుండా దేశ ప్రజల దృష్టిని మతాలపైకి, దేవుళ్లపైకి మళ్లించి లబ్ది పొందడం తప్పా దేశంలో అవినీతి నిర్మూలనపై పట్టదు. ప్రతి ఏడాది ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక సంస్థ విడుదల చేస్తున్న నివేదికల్లో డెన్మార్క్, ఫిన్లాండ్ వాంటి దేశాలు చాలా ఏళ్లుగా అవినీతి రహిత దేశాల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. అయితే ప్రతి ఏటా ఇండియా ర్యాంకింగ్ క్రమంగా పడిపోతూ వస్తోంది. 10 ఏళ్లలో 20 ర్యాంకులు పతనం కాగా ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ 2024 నివేదిక ప్రకారం.. ప్రపంచంలోని 180 దేశాలలో అవినీతి విషయంలో భారతదేశం 96వ స్థానంలో ఉంది. గత ఐదేళ్లలో 2021, 2022లలో 85వ స్థానంలో ఉన్న భారత్ 2023లో 93కి, 2024లో మరింత దిగజారి 96వ స్థానానికి చేరుకుంది. ఇది దేశంలో అవినీతి స్థాయి పెరిగిందనడానికి నిదర్శనం. 2015 -76వ ర్యాంకు, 2018 -78వ ర్యాంకు 2020 -86వ ర్యాంకు, 2023 -93వ ర్యాంకు లి2024 -96వ ర్యాంకులో నిలిచింది. ఈ గణాంకాలను బట్టి చూస్తే దేశంలో అవినీతి నిర్మూలనపై చర్యలు చేబట్టాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత దేశంలో అవినీతి కొనసాగిస్తేనే పలు రాజకీయ పార్టీల నాయకుల మనుగడ కొనసాగుతుంది. అవినీతి అనేది దేశంలో మొట్టమొదట 99.9శాతం వరకు రాజకీయ నాయకులు, పాలకుల నుండే ప్రారంభం అవుతందన్న విషయం అక్షర సత్యం. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో అయితే చెప్పాల్సిన అవసరం లేదు. మరీ ముఖ్యంగా జిల్లా స్థాయి కలెక్టర్లు, ఇతర రెవెన్యూ అధికారులు ఇతర శాఖల కార్యాలయాలకు వెళ్లి అవినీతిపై నీతి బోధనలు చేస్తూ వుంటారు. వారితో పాటు హోం శాఖ అధికారులు కూడా అదే పనిలో వుంటారు. నిజానికైతే అవినీతి అత్యంత అధికంగా రెవెన్యూ, హోం శాఖల్లోనే కొనసాగుతుందని అందరికీ తెలిసిన విషయమే. దానికి అడ్డు చెప్పాల్సిన పాలకులే వాటాదారులవుతుండటం ఈ దేశ దౌర్భాగ్యంగా చెప్పుకోవాలి. దేశంలో అవినీతిని అరికట్టడంలో మొదటి ప్రాధాన్యతనివ్వాల్సిన పాలకులే పట్టించుకోని దుస్థితి కొనసాగుతోంది. ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టి అధికారాన్ని కైవసం చేసుకునే ప్రజాప్రతినిధుల విషయంలో అయితే ఆడ్డూ అదుపూ వుండదనే చెప్పుకోవచ్చు. దానికి తోడు ఎలాగైనా తమ పనులు జరగాలన్న ఆత్రుత, స్వార్థంతో లంచాలనిచ్చే ప్రజలూ ఇందుకు బాధ్యులే. ఎవరిపని వారు సక్రమంగా చేయాల్సిన అధికారులను లంచాల పరంగా అవినీతిని ప్రోత్సహించడంలో ప్రజల భాగస్వామ్యమూ లేకపోలేదు. దీన్నిబట్టి చూస్తే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరూ కూడా అంతర్జాతీయంగా భారతదేశం అవినీతిలో దూసుకెళ్లేలా చేయడంలో తప్పు చేస్తున్నారని చెప్పుకోవచ్చు. దీన్నిబట్టి చూస్తే అవినీతి రహిత దేశం మన లక్ష్యం అని అధికారులు, ప్రజాప్రతినిధులు ఓ బ్యానర్‌పట్టుకుని ఫోటోలు తీసుకుని పత్రికల్లో, ఇతర మీడియాల్లో ప్రచురణలు జరగడం తప్పా మన భారత దేశాన్ని అవినీతి రహిత భారతదేశంగా తీర్చిదిద్దడం సాధ్యం కాదనే చెప్పాలి..

# రెవెన్యూ సేవలు మరింత సులువు




(మొదటి పేజీ (తరువాయి)

కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని వివరించారు. అవినీతి,అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జాయింట్ కలెక్టర్లు లేని జిల్లాలకు వెంటనే వారిని నియమించాలని సీఎం ఆదేశించారని చెప్పారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పని చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. భూ సమస్యలన్నింటికీ ఇకపై జాయింట్ కలెక్టర్లదే బాధ్యత అని మంత్రి అనగాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతు న్నాయని విమర్శించారు. ' గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు' అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

# అభివృద్ధికి భారీ ఊతం

(మొదటి పేజీ (తరువాయి)

రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ-రెడీ డేటా పార్క్




ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా,పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది.

# ఓప్స్ ర్యాంప్ సీఈవోతో లోకేష్

(మొదటి పేజీ (తరువాయి)

ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు. అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై ద ృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# పట్టాలపైకి వందే భారత్ స్లీపర్



(మొదటి పేజీ (తరువాయి)

ప్రారంభమైనప్పటి నుంచి.. ప్రయాణికుల నుంచి బాగా ఆదరణ లభిస్తోంది. దీంతో 100 వందే భారత్ రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. ఈ వందే భారత్ స్లీపర్ రైలు బెంగళూరులోని బీఈఎంఎల్ ఫ్యాక్టరీలో తయారైంది. ట్రయల్ రన్ కోసం డిసెంబర్ 12న నార్తర్న్ రైల్వేకు పంపనున్నారు. ఈ హైటెక్ రైలులో 16 కోచ్‌లు, 827 బెర్తులు ఉంటాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించడానికి.. కవచ్ భద్రతా వ్యవస్థతో తయారు చేశారు. రాత్రిపూట సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి హోటల్ లాంటి కంఫర్ట్ అందించనుంది. కాగా, తొలి రైలు ఢిల్లీ - పాట్నా మధ్య నడిపేందుకు నిర్ణయించారు. అత్యాధునిక సౌకర్యాలు, భద్రతపై దృష్టి పెట్టి స్లీపర్ రైలును రూపొందించారు. ఆటోమేటిక్ డోర్లు, బయో టాయిలెట్లు, సీసీటీవీ కెమెరాలు, రీడింగ్ లైట్లు, ప్రీమియం ఇంటీరియర్‌లు ఏర్పాటు చేశారు. గంటకు గరిష్ఠంగా 160 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. ఈ రైలును వారానికి 6 రోజులు నడిచే అవకాశం ఉంది. పట్నాలోని రాజేంద్ర నగర్ టెర్మినల్ నుంచి సాయంత్రం బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం ఢిల్లీ చేరుకోనుంది. దశల వారీగా విస్తరించాలని డిసైడ్ అయ్యారు. తొలి విడతలోనే తెలుగు రాష్ట్రాలకు వందేభారత్ స్లీపర్ దక్కటం ఖాయంగా కనిపిస్తోంది. సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ, విజయవాడ నుంచి అయోధ్య, విశాఖ నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ రైళ్ల కేటాయింపు పైన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ముందుగా ఈ మూడు మార్గాల్లో ఒకటి ఖరారు కానుంది. వచ్చే వారం దీని పైన అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# భారత్‌లో మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

(మొదటి పేజీ (తరువాయి)

ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్పూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు. గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించు కుంటుందని ఆకాంక్షించారు.

# జపాన్‌లో భారీ భూకంపం



జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీక ృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశకరమైనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహోలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

# విశ్వాస ఘాతకుడు మోడీ

(మొదటి పేజీ (తరువాయి)

మోదీ వ్యాఖ్యలు దెబ్బకొడుతున్నట్లేనని పేర్కొన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టినట్లేనని ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకుని రావడానికి జవహర్ లాల్ నెహ్రూ 12 సంవత్సరాల పాటు జైలు శిక్షను భరించారని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. నెహ్రూ మీద, ఆయన పోరాటం వల్ల సిద్ధించిన స్వతంత్ర భారత దేశంలో 12 సంవత్సరాలుగా ప్రధాని పదవిలో ఉంటూ రాజభోగం అనుభవిస్తున్న మోదీ మాట్లాడడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. మోదీ మాటలు దెయ్యాలు వేదాలు వర్ణించడంతో సమానంగా అభివర్ణించారు షర్మిల. బ్రిటీష్ పాలన అంతానికి జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పూర్వీకులు ఎక్కడ ఉన్నారని ఆమె ప్రశ్నించారు. మత ఛాందసవాదులు ఏనాడైనా వందేమాతర గీతాన్ని ఉచ్ఛరించారా, కనీసం ఎప్పుడైనా జాతీయ పతాకానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సెల్యూట్ కొట్టిందా? 2002 వరకు నాగ్ పూర్ లోని ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర కార్యాలయంపై మూడు రంగుల జెండా ఎగిరిందా? అని వైఎస్ షర్మిల ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. బెంగాల్ ఎన్నికల కోసం ప్రజల మధ్య మరోసారి విభజన తీసుకుని రావడానికి, విచ్ఛిన్నకర శక్తులను ఉసిగొల్పడానికి జాతీయ గీతాన్ని వాడుకుంటున్నారని ఆమె ఆరోపించారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రను పూర్తిగా వక్రీకరిస్తున్నారని, వ్యవస్థల మీద బీజేపీ అజమాయిషీ చర్చ రాకుండా నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. విభజించు - పాలించు సిద్ధాంతాలను మళ్లీ ఆచరిస్తున్న మోదీ మరో అభినవ బ్రిటీషర్ అని, జాతీయగీతాన్ని, వందేమాతర స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.

# భవానీ దీక్షలకు భారీ ఏర్పాట్లు

(మొదటి పేజీ (తరువాయి)

తెలిపారు. ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ 9 కిలోమీటర్లు మేర గిరి ప్రదక్షిణ అనంతరం భవానీలు దుర్గమ్మ వారిని దర్శించుకుంటారని చెప్పారు. భవానీల రాక సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై వీఐపీ, వీవీఐపీ దర్శనాలు రద్దు చేసినట్లు వెల్లడించారు.

# ప్రేమ కోసం పాకిస్థాన్‌కు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 9 :

తాను ప్రేమించిన ప్రియురాలి కోసం, తన ప్రేమ కోసం దేశ సరిహద్దులను కూడా దాటేందుకు ప్రయత్నించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ యువకుడిని రాజస్థాన్‌లోని బికనీర్ వద్ద భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. పాకిస్తాన్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న ఈ యువకుడు చెప్పిన ప్రేమకథ విని అధికారులు ఆశ్చర్యపోయారు. బికనీర్ పరిధిలోని 17 కేవైడీ ప్రాంతంలో పాకిస్తాన్ సరిహద్దు దాటడానికి ప్రయత్నిస్తున్న ఓ వ్యక్తిని ఆర్మీ ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన ప్రశాంత్ వేదంగా గుర్తించారు. ఖాజూవాలా ఎస్‌హెచ్‌వో హర్‌పాల్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రశాంత్ విశాఖపట్నం నుంచి బికనీర్ వరకు వచ్చి, అక్కడి నుంచి అక్రమంగా పాకిస్తాన్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నాడు. అధికారులు ప్రశాంత్‌ను విచారించగా.. అతను చెప్పిన లవ్ స్టోరీ విని షాక్ అయ్యారు. ఆ యువకుడు పాకిస్తాన్‌లో ఓ మహిళను ప్రేమిస్తున్నాడని, ఆమెను కలవడానికి తిరిగి పాకిస్తాన్ వెళ్తున్నానని పోలీసులకు వెల్లడించాడు. అయితే, ప్రస్తుతం ఆమె ఎక్కడ ఉంది, ఆమెతో అతడికి ఇంకా పరిచయం ఉందా అనే విషయాలు స్పష్టంగా తెలియరాలేదు. ఇది మొదటి ప్రయత్నం కాదు! ప్రశాంత్‌పై విచారణ జరుపుతున్న ఏజెన్సీలను మరింత ఆశ్చర్యపరిచిన విషయం ఏమిటంటే, ఇది అతడికి మొదటి ప్రయత్నం కాదు. ప్రశాంత్ ఇంతకుముందు 2017లో కూడా బికనీర్‌లోని కర్ణి పోస్ట్ వద్ద పాకిస్తాన్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించాడు. అప్పుడు పాకిస్తాన్ సైన్యం అతడిని పట్టుకుని 2021 వరకు తమ కస్టడీలో ఉంచుకుంది. 2021లో అతడిని అట్టారి సరిహద్దు గుండా భారతదేశానికి తిరిగి పంపారు. మళ్లీ పాకిస్తాన్‌కు వెళ్లడానికి ప్రయత్నించడంతో, అతడి అసలు ఉద్దేశాలపై భద్రతా ఏజెన్సీలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. పోలీసులు వెంటనే విశాఖపట్నంలోని ప్రశాంత్ కుటుంబ సభ్యులను సంప్రదించారు. అతడి సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం, ప్రశాంత్‌కు మానసిక ఆరోగ్యం సంబంధిత కొన్ని సమస్యలు ఉన్నాయి. అతడి సోదరుడు, కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి బికనీర్ చేరుకుంటున్నారు. వారు వచ్చిన తర్వాత ఈ కేసు వివరాలు మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# సినీ పరిశ్రమకు అండగా



హైదరాబాద్, డిసెంబర్ 9 :

స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.





పోస్టర్ విడుదల చేస్తున్న శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు

## 16 నుంచి శ్రీ క్షేత్రంలో ధనుర్మాస పూజలు

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 9 :**
తపోవనంలోని శ్రీ క్షేత్రంలో శ్రీ లక్ష్మీహయగ్రీవ, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర, శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం లో ధనుర్మాస పూజలు ఈనెల 16 నుంచి ప్రారంభమవుతాయని దేవాదాయ శాఖ మాజీ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్లను జ్వాలాపురం శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వైష్ణవుల తిరుమళిగలలో తిరువారాధన కైంకర్యములు ఈనెల 16 నుండి 2026 జనవరి 13 వరకు జరుగుతాయన్నారు. 16వ తేదీ ఉదయం ఐదు గంటలకు దేవాలయం లో ధనుర్మాస పూజా కార్యక్రమం, సాయంకాలం ఆరు గంటలకు శ్రీ లక్ష్మీ అష్టోత్తరం, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీ గోదాదేవి అష్టోత్తరం, తిరుప్పావై పారాయణం జరుగుతాయన్నారు. భక్తులు ఈ ధనుర్మాస కార్యక్రమంలో పాల్గొని స్వామికృపకు పాత్రులుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ వడిగేపల్లి నరసింహచార్యులు, జ్వాలాపురం సాయినాథ్, సుదర్శన్, మహిళా సభ్యులు మీనా, శైలజ, హరి ఆలయ అర్చకులు రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కోర్ మోర్ మోడల్ పేపర్స్ పంపిణీ

**ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్..**

**యాడికి, డిసెంబర్ 9 :**
పదవ తరగతి విద్యార్థులకు నూరు రోజుల ప్రణాళిక ప్రారంభమైనందున మంచి ఫలితాలు సాధించేందుకుగాను ఐకాన్ వారు తయారుచేసిన స్కోర్ మోర్ మోడల్ పేపర్స్‌ను యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ యాదవ్ మంగళవారం పంపిణీ చేశారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 30 మంది విద్యార్థులకు పాఠశాలలో శ్రీనివాస్ యాదవ్ సొంత నిధులతో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో ఉచితంగా అందజేశారు. పాఠశాలలో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కుర్చీల కొరత ఎక్కువగా ఉన్నందున మరో ఆంగ్ల ఉపాధ్యాయుడు రాజశేఖర్ నాయుడు స్పందించి 20 కుర్చీలను ఉచితంగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు తెలిపారు. ఇద్దరు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.



పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు అందిస్తున్న దృశ్యం



పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్



కళ్యాణదుర్గం మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం దగ్ధం

**మహిళ సజీవ దహనం.. గంగవరంలో విషాదం..**

**బెళుగుప్ప, డిసెంబర్ 9:**
బెళుగుప్ప మండలం పరిధిలోని గంగవరం గ్రామ సమీప పొలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం పూర్తిగా దగ్గమైంది. దీంతో అందులు ఉన్న మహిళ సజీవ దహనమైంది. వ్యవసాయం చేసుకుంటూ కొట్టంలో జీవనం సాగిస్తున్న గంగమ్మ (55) సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం పూర్తిగా కాలిపోయి సజీవ దహనమైంది. మిగిలిన కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన నరసన్న, గంగమ్మ కుటుంబ సభ్యులు గ్రామ సమీపం పొలంలో రెండు జమ్ము కొట్టాలు వేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. దినచర్యలో భాగంగా సోమవారం రాత్రి ఒక కొట్టంలో గంగమ్మ, కొట్టం ముందు నరసన్న నిద్రించగా, రెండవ కొట్టంలో కొడుకు ఎర్రిస్వామి, కోడలు నిద్రించారు. సోమవారం అర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో గంగమ్మ నిద్రిస్తున్న కొట్టానికి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి, ప్రక్క ఉన్న కొట్టానికి కూడా మంటలు వ్యాపించి రెండు పూర్తిగా కాలిపోయాయి. అయితే ఈ అగ్ని ప్రమాదంలో గంగమ్మ భర్త నరసన్న, కొడుకు ఎర్రిస్వామి కోడలు స్వల్ప గాయాలతో బయటపడగా గంగమ్మ మాత్రం కొట్టంలో సజీవ దహనమైంది. గంగమ్మకు కళ్ళు సరిగా కనిపించకపోవడంతో అగ్ని ప్రమాదం నుంచి బయట పడలేక పోయిందని పేర్కొంటున్నారు. గంగమ్మ కొడుకు ఎర్రిస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ పేర్కొన్నారు.



సజీవ దహనమైన గంగమ్మ (ఫైల్ ఫోటో)



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన కొట్టం

# యాడికిలో గర్భవతులకు వైద్య పరీక్షలు

**సివిఆర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం..**

**యాడికి, డిసెంబర్ 9 :**
ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారులు డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భవతులకు గ్రామాల నుంచి వచ్చిన గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం ఆవశ్యకత, బర్త్ ప్లాన్, ఆరోగ్య విద్య గురించి వివరించారు. గర్భవతులను ఉచిత స్కానింగ్ కోసం తాడిపత్రికి పంపారు. అనంతరం మారుమూల గ్రామాల నుండి వచ్చిన గర్భవతులకు సి వి ఆర్ డెవలప్మెంట్ సొసైటీ రాయలచెరువు దాతలు హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ వైద్యులు డా. శివ ప్రసాద్ రెడ్డి, రాయలచెరువు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త సి వి రమణా రెడ్డి సహకారంతో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సాయి సుమంత్ రెడ్డి. మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, సిహెచ్ ఓ జుబెద, సూపర్వైజర రామ్ ప్రసాద్ గౌడ్, శోభకుమారి ,ఎం ఎల్. హెచ్.పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు. గర్భవతులు మొదలగు వారు పాల్గొన్నారు. గర్భవతులకు భోజన వసతి కల్పించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



యాడికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న వైద్యులు సాయి సుమత్ రెడ్డి



యాడికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు సాయి సుమంత్ రెడ్డి

# ఫ్యాక్షన్, ఘర్షణలకు దూరంగా ప్రశాంతంగా ఉండాలి

**సీఐ శ్రీనివాసులు ..**

**యాడికి. డిసెంబర్ 9 :**
ప్రజలుఫ్యాక్షన్, ఘర్షణలకు దూరంగా ప్రశాంతంగా ఉండాలని సీఐ శ్రీనివాసులు అన్నారు. యాడికి మండల పరిధిలోని నిట్టూరు. ఎన్ చిక్కేపల్లి. బోయరెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం యాడికి సిఐ శ్రీనివాసులు పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో ప్రజలతో సమావేశం నిర్వహించి ఫ్యాక్షన్. ఘర్షణలకు దూరంగా ఉంటూ మీ పనులు చేసుకుంటూ జీవనం సాగించుకోవాలని అనవసరమైన ఘర్షణలకు వెళ్లి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దంటూ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ప్రజలు యాడికి పోలీసులకు సమాచారం తెలపాలని సిఐ శ్రీనివాసులు ప్రజలకు అవగాహన కలిగించారు. ఆయా గ్రామాలలో పరిశీలించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసులు



నిట్టూరు చిక్కేపల్లి. బోయరెడ్డిపల్లి గ్రామాలలో పర్యటిస్తున్న సీఐ శ్రీనివాసులు

# పందులు బాబోయ్ పందులు..

**ప్రజల ఇబ్బందులు..**

**యాడికి, డిసెంబర్ 9 :**
యాడికి మండల కేంద్రంలో పందుల గుంపులు గుంపులుగా విచ్చలవిడిగా తిరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. యాడికి లో ఏ వీధుల్లో కూడా పందులు విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు చేస్తున్నాయి. ఎస్సీ కాలనీ వద్ద పంచాయతీ సిబ్బంది మురికి కాలువలు తీసి పక్కన వేసిన వాటిని పందులు విచ్చలవిడిగా తిరిగి కాల్వలోకి రోడ్డు పై వెదల్పు చేయడం వలన కాలనీలలో దురాశనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అనారోగ్యాలకు గురవుతున్నామని పంచాయితీ అధికారులు స్పందించి పందుల యజమానులను పిలిపించి పందులను గ్రామం బయటకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.



యాడికిలో వీధుల్లో విచ్చలవిడిగా పందులు



యాడికిలో వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న పందులు

# ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి, డిసెంబర్ 9:**
మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామంలో సోమవారం ఆర్ఓ వాటర్ ప్లాంట్ ని తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి ప్రారంభించారు. జేసీ శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు త్రాగునీటి విషయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మరో మారు వాటర్ ప్లాంట్ ను పునరుద్ధరణ చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సజ్జలదిన్నె గ్రామానికి చెందిన కూటమి నాయకులు, జేసీ అభిమానులు పాల్గొన్నారు.

**సచివాలయం తనిఖీ ..**
సజ్జలదిన్నె గ్రామంలోని సచివాలయాన్ని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించారు.



వాటర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## వాల్మీకి కులస్థుల అభ్యున్నతికి పాటుపడుతాం

**వాల్మీకి సంఘం అద్యక్షులు తూర్పుంటి ఓబులేసు ..**



**పామిడి, డిసెంబర్ 9:**
వాల్మీకి కులస్థుల అభ్యున్నతికి పాటుపడుతూనే సంఘం బలోపేతానికి కృషి చేస్తామని వాల్మీకి సంఘం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు తూర్పుంటి ఓబులేసు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం గుంతకల్లు నియోజకవర్గం అద్యక్షులుగా ఎన్నికైనట్లు ప్రకటించిన మండల పరిదిలోని జి.కొట్టాల గ్రామానికి చెందిన తూర్పుంటి ఓబులేసు ఆసంఘం రాష్ట్ర అద్యక్షులు పులి శ్రీనివాసులు అందజేసిన తన నియామక ఉత్తర్వులను మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చట్టసభల్లో బిల్లును ఆమోదిస్తూనే వారి సంక్షేమం కోసం పథకాలను అమలు చేసి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందటానికి తోడ్పాటును అందించాలన్నారు. వాల్మీకి కులస్థులు విద్య వైద్యం ఉపాధి రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి చెందేలా ఆహోర్నిశలు శ్రమిస్తామంటూ సంఘం నియోజకవర్గం అద్యక్షులుగా నియమించిన రాష్ట్ర అద్యక్షులు పులి శ్రీనివాసులు అందుకు సహకరించిన వారందరకీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తూర్పుంటి ఓబులేసు వెల్లడించారు.



గాయపడిన బండి శ్రీనివాసులు

## ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

**యాడికి, డిసెంబర్ 9 :**
యాడికి మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో బండి శ్రీనివాసులు ు బలమైన గాయాయ్యాయి. దీంతో అయనను కర్నూలు ఆసుపత్రికి తరలించారు. చందన లక్ష్యం పల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులు రాయలచెరువు బ్యాంకులో చూసుకొని ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గుత్తి వైపు నుండి మరో ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఢీ కొంది. దీంతో శ్రీనివాసులు కిందపడడంతో తలపై బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతడిని రాయలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు అప్పయ్య. దేవరాజన్ వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక వాహనంలో కర్నూలుకు తరలించారు.



ఆగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

## అగాపే ఆశ్రమంలో అన్నదానం నూతన వస్త్రాలు పంపిణీ

**యాడికి, డిసెంబర్ 9 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మంగళవారం జమ్మలమడుగులో నివాసం ఉంటున్న రియల్ గాడ్ గాస్పల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ దూళ్ళ డేవిడ్ భార్య దీవెనమ్మ వారి కుటుంబం జయకర్, బాబు, బ్యూలా, మనవడు యోనా, యోనోష వీరి కుటుంబము ఆశ్రమంలోని నిరాశ్రయులందరికీ ఏసుక్రీస్తు జన్మదిన శుభ సందర్భంగా 45 మందికి స్త్రీలకు, పురుషులకు 20వేల రూపాయలు ఖర్చుపెట్టి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అంతేకాకుండా అన్నదానం కూడా ఏర్పాటు చేశారు. క్రిస్మస్ అంటే భక్తి మాత్రమే కాదు బీదలకు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి చేతనైనంత సహాయము అందించడం, అలాంటి వారిని పరామర్శించడం, అదే క్రీస్తు నేర్పిన ప్రేమ. ఆ ప్రేమే మేము పదిమందికి పంచుతున్నాము. అని ఈ విధంగా ఆశ్రమానికి విచ్చేసి ఇలాగా వీరిని నూతన వస్త్రాలతో సంతోషపరచి, భోజనం వడ్డించినందుకు వారు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానుయేల్ గాడ్ విజన్ మినిస్ట్రీస్ పాస్టర్ చిట్టి బాబు , పాస్టర్ జయపాల్ పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఆశ్రమంలో ఉన్నవారికి దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న నాయకులు

## రైతులకు సబ్సిడీ ఉలవలు పంపిణీ

**రోళ్ల, డిసెంబర్ 9 :**
మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో గత రెండు రోజుల నుంచి రైతులకు సబ్సిడీ తో ఉలవలు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం మండలానికి 200 క్వింటాళ్లు కుపైగా ఉలవలు సరఫరా చేయగా వాటిని వ్యవసాయధికారి పంచాయతీల వారిగా గ్రామాలు, గ్రామరైతులు సంఖ్య ఆధారంగా ఉలవలను కేటాయించారు. ఆయా రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ క్షేత్ర సహాయకులు ద్వారా ఉలవలు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం మల్లినమడుగు, హెూట్టేబెట్టా రైతు సేవా కేంద్రంలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఉలవలు పంపిణీ చేశారు. మల్లినమడుగు పంచాయితీ లో పంచాయితీ కన్వీనర్ శ్రీ రంగప్ప మాజీ కన్వీనర్ నారాయణప్ప ప్రధాన కార్యదర్శి నాగరాజు యూనిట్ ఇంచార్జ్ జగన్నాథ్,డీలర్ రమేష్ సిద్ధప్ప ఈరన్న తదితరులు పాల్గొన్నారు. హెూట్టేబెట్టా రైతు సేవా కేంద్రంలో మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, నాయకులు రవికుమార్, రంగప్ప, దేవరాజు, వ్యవసాయ క్షేత్ర సహాయకులు శివప్రియ తదితరులు పాల్గొన్నారు.



దీపికకు 10 వేలు అందిస్తున్న జడ్పీటీసీ ఉమేష్

## దేశ ముద్దుబిడ్డ దీపికకు జడ్పీటీసీ ఉమేష్ 10 వేలు సహాయం

**రోళ్ల, డిసెంబర్ 9:**
స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో భారీ బహిరంగ ర్యాలీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభ, దీపికకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సినీ హీరో సాయికుమార్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా అగళి జడ్పీటీసీ ఉమేష్ దీపికకు శాలువా కప్పి సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపి 10 వేల రూపాయలను అందించారు.



విద్యార్థులకు యూటీఫ్ మోడల్ బుక్స్ అందిస్తున్న దృశ్యం

## యూటీఎఫ్ మోడల్ బుక్స్ వితరణ

**రోళ్ల, డిసెంబర్ 9 :**
రొళ్ళ మండలం హెూట్టేబెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హెూట్టేబెట్ట మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నా అనిల్ కుమార్ రొళ్ళ మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి తన సొంత నిధులతో 19 మంది పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలను మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎస్ ఎన్ శ్రీధర్ మాట్లాడుతూ యుటిఎఫ్ రూపొందించిన ఎస్ఎస్సి మోడల్ పరీక్ష బుక్ సి,డి, గ్రేడ్ విద్యార్థులకు చక్కగా ఉపయోగపడుతుందని దీన్ని సద్వినియోగం చేసుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 డేస్ ప్రోగ్రామ్ లో భాగంగా స్టడీ అవర్స్ ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, కోశాధికారి అనిల్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిరుత దాడిలో మృతి చెందిన మేక

## మేకల మందపై చిరుత దాడి

### మేక మృతి 15 వేలు నష్టం ..

**రొళ్ల, డిసెంబర్ 9 :**
మండలంలోని టీడీపల్లి గ్రామంలో కాపరి నరసింహప్పకు చెందిన మేకపై మంగళవారం సాయంత్రం చిరుత దాడి చేసింది. దీంతో మేక మృతి చెందినట్లు బాధితులు నరసింహప్ప తెలిపారు. రూ.15 వేలు నష్టం వాటిల్లిందని బాధిత కాపరి ఆవేదన వ్యక్తం చేశారు..వన్యప్రాణుల నుంచి పెంపుడు జంతువులకు రక్షణ కల్పించాలని సంబంధించిన అధికారులను డిమాండ్ చేశారు..

# దొంగనోట్ల చెలామణి ముఠా అరెస్ట్

### సిఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ ..

**బత్తలపల్లి, డిసెంబర్ 9:**
నకిలీ కరెన్సీ చలామణి చేసే ముఠాను అరెస్టు చేసినట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు. ఈ ముఠాలోని నలుగురు సభ్యులను ముఠా నుండి 500 రూపాయల నకిలీ నోట్లు 600 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్సై సోమశేఖర్, ట్రైనీ ఎస్సై నాగ ప్రసన్న మాట్లాడుతూ కడప జిల్లా, కొండాపురం మండలం తాళ్ల పొద్దుటూరు గ్రామానికి చెందిన బోడేపల్లి అంజి అనే వ్యక్తి, అదే మండలానికి చెందిన తనకు పరిచయం ఉన్న వ్యక్తి నగులూరు ఓబులేసు తో నకిలీ నోట్ల గురించి చెప్పాడు. ఏదైనా పార్టీ ఉంటే అసలైన రూ. 1 లక్షకు,రూ. మూడు లక్షల నకిలీ నోట్లు ఇస్తామని చెప్పాడు. అయితే ఓబులేసుకు పరిచయమున్న తాడిపత్రి మండలం,బొడాయపల్లి గ్రామానికి చెందిన రాజుకుల్లాయప్ప చెప్పి ఇతని ద్వారా కడప జిల్లా కమలాపురం గ్రామానికి చెందిన వీరాంజనేయ రెడ్డికి ఈ నకిలీ నోట్ల గురించి చెప్తాడు. అందుకు వీరాంజనేయరెడ్డి కూడా నకిలీ నోట్లను సులభంగా ప్రజల మధ్య గాని ఏటీఎంలో ద్వారా గాని మార్పిడి చేయవచ్చునని ఆలోచించి మిగిలిన ముగ్గురితో మాట్లాడి ఒప్పుకున్నాడు. గత నెల 18వ తేదీ అందరూ కూడా బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామం వద్ద గల కాటికోటేశ్వర స్వామి ఆర్చ్ వద్ద కలసి ఒక నకిలీ నోటును వీరాంజనేయ రెడ్డికి చూపిస్తారు. ఈ నోటు ఈజీగా ప్రజల్లో మార్పిడి చేయవచ్చునని భావించి వారికి పరిచయం ఉన్న ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాలు, ధర్మవరం హరితో డీల్



ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న నకిలీ నోట్లు



వివరాలు వెల్లడిస్తున్న సిఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్

కుదురుచుకున్నారు. అనుకున్న ప్రకారం నవంబర్ 19 వ తేదీ కాటమయ్య స్వామి ఆర్చ్ వద్ద బాలు,హరి నకిలీ నోట్లు తీసుకువచ్చి వీరాంజనేయ రెడ్డి దగ్గర ఉన్న అసలైన మూడు లక్షల రూపాయలు తీసుకొని,తనకు వారి వద్దనున్న తొమ్మిది లక్షల విలువగల నకిలీ నోట్లను ఇచ్చి వెళ్లిపోతారు. అయితే వారు ఇచ్చిన నకిలీ నోట్లు కూడా సరైనవి కాదు అని గమనించిన వీరాంజనేయరెడ్డి తనకు పరిచయం ఉన్న ఓబులేసు, అంజీలతో డబ్బు విషయమే మాట్లాడాలని చెప్తే వారు డిసెంబర్ 9వ తేదీ సోమవారం బత్తలపల్లి మండలం వెంకటగారిపల్లి క్రాస్ వద్ద సమావేశం ఏర్పరచుకున్నారు. వారి మధ్య డబ్బు విషయంలో ఒకరినొకరు గొడవ పడుతుండగా సమాచారం తెలుసుకున్న బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్, తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి, విచారించగా వారు దొంగనోట్ల చలామణి ముఠాగా గుర్తించి అక్కడికక్కడే బోడేపల్లి అంజి, నగులూరు ఓబులేసు, సిరోల్ల రాజకుల్లయప్ప, ఇల్లూరు వీరాంజనేయ రెడ్డి లను అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న 500 రూపాయల గల 600 నకిలీ నోట్లోను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్కు పంపినట్లు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలుపుతూ వారిని త్వరలో అరెస్టు చేస్తామని బత్తలపల్లి పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ ప్రభాకర్, ఎస్సై సోమశేఖర్, ట్రైన్ ఎస్సై నాగప్రసన్న, ఏఎస్ఐలు సోమశేఖర్ మూర్తి, సూర్యనారాయణ, కానిస్టేబుల్స్ గంగాధర,బాబ్జాన్, సుదర్శన్ నాయుడు, అనిల్ కుమార్, నారాయణస్వామి, రామ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

### మదనాపు కుటుంబం సేవానిరతికి ప్రశంసలు ..

**బత్తలపల్లి, డిసెంబర్ 9 :**
సేవలో సంతృప్తిని కోరుకుంటూ పాత్రికేయుడు మదనాపు శ్రీనివాసులు తమ కుటుంబ సభ్యులతో కలిసి బత్తలపల్లి అయ్యప్ప ఆలయంలో అన్నదాన



విశేష పూజలు అందుకున్న అయ్యప్ప మూలవిరాట్



మాలదారులకు అన్నదానం చేస్తున్న దాతలు

కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజున మాలధారణ చేసిన స్వాములకు, శివ భక్తులకు భక్తిశ్రద్ధలతో ఈ భోజన వసతిని కల్పించారు. గురుస్వామి శేట్టెప్పస్వామి పరివేక్షణలో ప్రత్యేక పూజలు అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సంఘం కమిటి సభ్యులు జక్కంపూటి పురుషోత్తంచౌదరి మాట్లాడుతూ మాలలు ధరించి అయ్యప్పలకు మధ్యాహ్నం వేళ భోజన వసతి కల్పించిన అన్నదాతను అభినందించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం కమిటి సభ్యులు జక్కంపూడి పురుషోత్తంచౌదరి,కమిటీ మెంబర్లు అక్కిం ప్రతాప్,తో పాటు అయ్యప్పస్వామి మాలదారులు శివస్వాముల మాలదారులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సంబరాలు

### ఎన్టీఆర్ విగహానికి నివాళులు.. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం..

**ముదిగుబ్బ, డిసెంబర్ 9:**
అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'రెయిన్‌బో – 7 వరాలు' పథకంపై ముదిగుబ్బ మండలంలో ఆనందం వ్యక్తమైంది. విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా, మండలస్థాయి ప్రతిభావంతులు పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి వ్యవస్థాపకుడు మహానటుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి నాయకులు తుమ్మల మనోహర్, సంఘ



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం తమ జీవితాలకు వెలుగునిచ్చే అంశమని పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పాల్గొని కేకు కట్ చేసి ప్రతిభావంతులకు పంచిపెట్టారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో వీరికీ మరింత గౌరవాన్ని, సాధికారతను ఇచ్చే దిశగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలో విభిన్న ప్రతిభావంతుల జిల్లా సంఘం సభ్యులు తెలికి చిన్నప్ప యాదవ్, మౌలా, గజేంద్ర, గంగాద్రి, వెంకటరామిరెడ్డి, బాష పాల్గొన్నారు. అందరూ సీఎం తీసుకున్న నిర్ణయం తమకు కొత్త ఆశలు, అవకాశాలను కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు.

## వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భవతులకు భోజనం

### జెఎస్‌పి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్.. టిడిపి సీనియర్ నాయకుడు మాస్టర్ నరసింహప్ప..

**అగళి, డిసెంబర్ 9 :**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల తొమ్మిదిన ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభినయ్ కార్యక్రమంలో భాగంగా వైద్యపరీక్షలు నిమిత్తం వందలాదిమంది గర్భవతులు వస్తారని తెలుసుకున్న మండల జనసేన పార్టీ అధ్యక్షుడు భాను ప్రకాష్,"డిపి సీనియర్ నాయకుడు మాస్టర్ నరసింహప్ప, గర్భవతులకు ఒక పూట భోజనాల సౌకర్యాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా గర్భవతులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యపరీక్షలు నిమిత్తం వస్తారని వారు పరీక్షలు చేయించుకొని ఇంటికి వెళ్లేసరికి ఆలస్యం అవుతుందని దీంతో తనవంతుగా గర్భవతులకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు ఇరువురు నాయకులు తెలిపారు.మంగళవారం గర్భవతులు పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన



భాను ప్రకాష్‌ను అభినందిస్తున్న డాక్టర్ శివానంద

వారందరికీ భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో గర్భవతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శివానంద సూపర్వైజర్ జయమ్మ హాస్పిటల్ సిబ్బంది గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.



గర్భవతులకు భోజనాలు వడ్డిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షుడు భాను ప్రకాష్. వైద్యపరీక్షల కోసం వచ్చిన గర్భవతులు



అన్నం లక్ష్మీనారాయణ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

## సీనియర్ టిడిపి నాయకుడు లక్ష్మీనారాయణ మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి రఘునాథ్‌రెడ్డి.

**నల్లమాడ, డిసెంబర్ 9:**
మండలంలోని ఎర్రవంకపల్లి గ్రామానికో సీనియర్ టిడిపి నాయకులు అన్నం లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎర్రవంకపల్లికి వెళ్లి అన్నం లక్ష్మి నారాయణ పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు. అన్నం లక్ష్మీనారాయణ టిడిపిలో కార్యకర్త స్థాయి నుండి, తమ కుటుంబంలో సర్పంచ్, సొసైటీ అధ్యక్షులుగా, మండల కన్వీనర్‌గా పలు పదవులను అలంకరించారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని పల్లె రఘునాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వారితోపాటు మండలంలోని పలువురు టిడిపి శ్రేణులు అన్నం లక్ష్మీనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ముక్కడంపల్లిలో తీవ్ర తాగునీటి సమస్య

### బోరుబావుల నుంచి తెచ్చుకుంటున్న గ్రామ ప్రజలు..

**అగళి, డిసెంబర్ 9 :**
మండల పరిధిలోని ముక్కడంపల్లి గ్రామంలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది. నీటి సమస్యను తీర్చాలని గ్రామప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గ్రామంలో త్రాగునీరు లేక తాము వ్యవసాయపు బోర్ బావుల నుంచి తాగునీరు తెచ్చుకొంటున్నామని తెలియజేస్తున్నారు. ఈ సమస్యకు కారణం తాగునీటి బోరుకు దగ్గరలో ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో తరచూ తాగునీటి బోరుకు అమర్చిన మోటర్ మెయింటెనెన్స్ లేక కాలిపోవడమేనని సమాచారం.గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించమని సంబంధిత అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో హల్చల్ చేశారు. ఏదేమైనా సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని ముక్కడంపల్లి గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరారు.



నీటి కోసం బోరు బావుల వద్ద గుమిగూడిన గ్రామ ప్రజలు

## కోటి సంతకాల కరపత్రాలు నేడు జిల్లా కేంద్రానికి తరలింపు

### రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు..



**అమరాపురం, డిసెంబర్ 9:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉష శ్రీ చరణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత రెండు నెలల నుంచి చేస్తున్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమంలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో కోటి సంతకాలు చేసిన కరపత్రాలను నేడు బుధవారం మడకశిర నుండి జిల్లా కేంద్రానికి తీసుకోపోవడం జరుగునని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ విభాగపు ఉపాధ్యక్షులు హలకూరు కాంత రాజు పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గంలోని రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీల కన్వీనర్లు, పంచాయతీల ఇన్చార్జిలు, పంచాయతీలలో అనుబంధ కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నేడు బుధవారం ఉదయం 10:30 గంటలకు మడకశిర వైయస్సార్ సర్కిల్ వద్దకు రావాలని ఆయన కోరారు.

## ఉదయం పూట కమ్మేస్తున్న పొగ మంచు

### పెరిగిన చలి తీవ్రత.. బయటికి రావాలంటే హడలైపోతున్న ప్రజలు..

**అగళి, డిసెంబర్ 9 :**
అగళిలో గత కొద్ది రోజులుగా అమ్మో చలి బయటికి వెళ్లాలా అనే స్థాయిలో చలి తీవ్రత బాగా పెరిగింది. ప్రజలు బయటికి రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. మంగళవారం ఉదయమే భారీగా పొగమంచు కమ్మేసింది ఉదయం 7 గంటలైనా పొగ మంచు కమ్మేయడంతో ప్రధాన రహదారుల్లో ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించకుండా పోవడంతో రహదారి నిర్మానుస్యంగా బోసిపోయింది.రోజురోజుకు చలి తీవ్రత కూడా ఎక్కువవుతుంది. ముఖ్యంగా ప్రతిరోజు మార్నింగ్ వాక్ కు వెళ్లే వారు చలి తీవ్రత, కమ్మేస్తున్న పొగ మంచుతో వెళ్లలేని పరిస్థితి నెలకొంది.



పొగ మంచు కమ్ముకున్న ప్రధాన రహదారులు

## కోటి సంతకాల కరపత్రాలు నేడు జిల్లా కేంద్రానికి తరలింపు

### వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్..



**అమరాపురం, డిసెంబర్ 9:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత రెండు నెలల నుంచి చేస్తున్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమంలో భాగంగా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలంలో సంతకాలు చేసిన కరపత్రాలను నేడు అనగా బుధవారం ఉదయం 10:30 గంటలకు మడకశిర నుండి జిల్లా కేంద్రానికి తరలిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరాపురం మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గంలోని రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు,మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీల కన్వీనర్లు, పంచాయతీ ఇన్చార్జిలు, పంచాయతీలలో అనుబంధ కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నేడు బుధవారం ఉదయం మడకశిర వైయస్సార్ సర్కిల్ వద్దకు రావాలని ఆయన కోరారు



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి

## డోన్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించండి

### కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కోట్ల ..

**ఆదోని డిసెంబర్ 9:**
నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదలతో పాటు పలు ప్రజావసరాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న వనరులు సమర్థంగా వినియోగించబడేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని కలెక్టర్ , ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డికి హామీ ఇచ్చారు.




శిక్షణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి

## సాంకేతికత వినియోగంపై టిడిపి శ్రేణులకు శిక్షణ

### ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 9:**
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో తెలుదేశం పార్టీ అప్లికేషన్ ఆఫిషియల్ ట్రైనింగ్ మాడ్యూల్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి శిక్షకుడిగా పాల్గొన్నారు. పార్టీకి చెందిన వివిధ ప్రాంతాల మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆధునిక సాంకేతికతను రాజకీయ కార్యకలాపాల్లో ఎలా సమర్థంగా వినియోగించుకోవాలో తెలుసుకున్నారు. శిక్షణలో మాట్లాడిన డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆధునిక రాజకీయాల్లో సాంకేతికత ప్రాధాన్యాన్ని వివరించారు. డేటా నిర్వహణ, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, డిజిటల్ అవుట్రీచ్ వంటి అంశాలు రాజకీయ వ్యవస్థలో కీలకమయ్యాయని ఆయన గుర్తుచేశారు. పార్టీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాలను, వివిధ సాంకేతిక అప్లికేషన్లను బాధ్యతగా ఉపయోగించి పార్టీ సందేశాన్ని విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా పార్టీ చేపట్టిన కొత్త మొబైల్ అప్లికేషన్ "మైటిడిపి" ని పరిచయం చేశారు. ఈ యాప్‌లో ఉన్న సౌకర్యాలు, దాని వినియోగ విధానం, అలాగే పార్టీ కార్యకలాపాల సమన్వయానికి ఇది ఎలా ఉపయోగపడుతుందో డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నవారికి వివరించారు. యాప్‌ను అన్ని స్థాయి కార్యకర్తలకు చేరువ చేసే దిశగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు మరింత డిజిటల్ పరిజ్ఞానం సంపాదించాలని సూచించారు. సాంకేతికతను సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా పార్టీ నిర్వహణ మరింత బలపడుతుందని, దాని ప్రభావం విస్తరిస్తుందని తెలిపారు. సాంప్రదాయ రాజకీయ నిర్మాణంతో పాటు ఆధునిక డిజిటల్ సాధనాలను సమన్వయం చేస్తూ పార్టీని సమకాలీన అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రయత్నంగా ఈ శిక్షణ కార్యక్రమం నిలిచింది.



శిక్షణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి

## హలో వికలాంగ్ చలో ఎమ్మిగనూరు

### పోస్టర్లు విడుదల..

**కోసిగి, డిసెంబర్ 9 :**
వికలాంగుల ఆత్మ బంధువు, ఉద్యమాల పెద్దన్న, దళితుల గొంతుక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరగబోయే ప్రపంచ వికలాంగుల 66వ సభకు ముఖ్య అతిథులుగా వస్తున్న నేపథ్యంలో హలో వికలాంగ్ చలో ఎమ్మిగనూరు కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. కాబట్టి మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, కౌతాళం, పెద్దకడబూర్, మంత్రాలయం ,మండలాలలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి విహెచ్‌పియెస్ నాయకులు సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఈ నెల13తేదీ శనివారం ఎమ్మిగనూరులో జరుగు సభను విజయవంతం చేయాలని కోసిగి మండల అధ్యక్షులు సామెల్ ఆధ్వర్యంలో విహెచ్ పి యెస్ మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప మాదిగ మరియువిహెచ్ పి యెస్ తాలూకా అధ్యక్షులు తాయన్న గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ విహెచ్ పి యెస్ నాయకులు బసవరాజు ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకులు దేవన మాదిగ మరియు మండల కార్యదర్శి వందగల్లు నరసయ్య మాదిగ సీనియర్ నాయకులు కోడి ఉరుకుందప్ప మొదలగు వారి ఆధ్వర్యంలో వికలాంగుల సభ కరపత్రాలు విడుదల చేయడం జరిగిందిఈఇందులో నాయకులు రాజేష్ గోపాల్ నరసప్ప మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మారెప్ప లోకేష్ పాల్గొన్నారు.




పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

### టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 9:**
పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం ఆదోని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, పెద్దకడబూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబళదిన్నె ఆనందరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో వారు వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పెద్దకడబూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనందరాజు



ఆదోని ప్రత్యేక జిల్లా కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతమైన ఆదోని అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి పోయిందని అన్నారు. అంతేకాకుండా విద్య, వైద్యంలో మెరుగు పడాలంటే ఆదోనిని తప్పనిసరిగా ప్రత్యేక జిల్లాగా చేయడమే ఏకైక మార్గమన్నారు. అదే విధంగా ప్రతి ఏడాది ఇక్కడ నుంచి వలసల జోరు కొనసాగుతున్నాయని, వలసలను నివారించడం కోసం ఉపాధి అవకాశాలను పెంచాలని, ఇందుకు ఆదోని ప్రత్యేక జిల్లా ప్రకటన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలోని పెద్దలు పశ్చిమ ప్రాంత ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

### నియోజకవర్గం సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 9:**
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని వైకాపా ఎమ్మిగనూరు నియోజకవర్గం సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే పీపీపీ విధానం వల్ల కలిగే తీవ్ర పరిణామాలపై విద్యార్థులకు ఎమ్మిగనూరు పట్టణంలో ప్రైవేట్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు బలరాం యాదవ్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు చాంద్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ పీపీపీ విధానం అమలులోకి వస్తే మెడికల్ కాలేజీలపై పడే భారం, విద్యార్థులకు పెరిగే ఫీజులు, మధ్యతరగతి–పేద విద్యార్థులపై పడే ప్రభావం, భవిష్యత్ అవకాశాలు ఎలా తగ్గిపోతాయో విశదీకరించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే యత్నంలో ప్రతి సంతకం ఎంత విలువైనదో తెలియజేస్తూ, విద్యార్థులలో చైతన్యం నింపారు. విద్యార్థుల నుండి కోటి



మాట్లాడుతున్న నియోజకవర్గం సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి

సంతకాల సేకరణలో భాగంగా ప్రతాలలో సంతకాలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్కే బాబులాల్, 20వ వార్డు బంగి శ్రీరామ్, రాళ్లదొడ్డి చాంద్ బాషా, అగ్రహారం రాము, దేవేంద్ర, రాజీవ్ రెడ్డి యువ సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా నియమాలు పాటించండి క్షేమంగా గమ్యం చేరండి

### కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి..

**కోసిగి, డిసెంబర్ 9 :**
ప్రయాణంలో వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించి క్షేమంగా గమ్యం చేరుకోవాలని కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు రోడ్డు భద్రతకు సంబంధించి పోలీసువారు ఆధ్వర్యంలో ఆరు సూచనలు చేస్తూ కోసిగి గ్రామంలోని




వాహనదారులు క్షేమంగా గమ్యం చేరడానికి ఏర్పాటు చేసిన ఆరు సూచనల ఫ్లెక్సీలు



కోసిగిలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి

ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆర్టీసీ బస్‌స్టాండ్, పరిసర ప్రాంతాలను సందర్శించినట్లు వారు తెలిపారు. ఈ సందర్శనలో భాగంగా పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించడంతో పాటు, ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించినట్లు వారు తెలిపారు. వాహనదారులు, ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు , పాదచారులతో మాట్లాడి హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, ఓవర్‌స్పీడ్ నివారణ, రాంగ్ రూట్ లో ప్రయాణం చేయరాదని, పాదచారుల భద్రత, పిల్లల భద్రత వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. అవసరమైన చోట్ల సూచనలు ఇచ్చి, వ్రాంగ్ పార్కింగ్ చేసిన వ్యక్తులకు కౌన్సెలింగ్ చేసి, సురక్షిత రహదారి ప్రయాణం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసినట్లు మంజునాథ్, రమేష్ రెడ్డి లు తెలిపారు.

# ఆదోని జిల్లా కోసం నేడు బంద్

### జేఏసీ నాయకులు..

**ఆదోని డిసెంబర్ 9:**
ఆదోనిని జిల్లా చేయాలని బుధవారం బంద్ పాటించాలని జిల్లా జేఏసీ పోరాట కమిటీ పిలుపు ఇచ్చింది. బందుకు సహకారమించి బందులో పాల్గొనాలని కోరుతూ జేఏసీ నాయకులు అశోకా నందా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, దేవిశెట్టి ప్రకాష్, రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడ్, నసిరుద్దీన్ పటేల్, తదితర నాయకులు పిలుపునిచ్చారు. ప్రకాష్ జైన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బందుకు చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి చర్చించారు. ఆ తర్వాత నాయకులు తెలుగుదేశం పార్టీ నేత ఉమాపతి నాయుడును కలసి బందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష జిల్లా చేయాలని ఉంది కాబట్టి వెంటనే ఆదోని జిల్లా చేయాలని తమ పార్టీ కూడా కోరుకుంటుంది కాబట్టి బుధవారం జరిగే బంద్‌లో తమ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొంటారని ఉమాపతి నాయుడు పేర్కొన్నారు. అంతకుముందు కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం ముందు దీక్ష కూర్చున్న దీక్ష శిబిరానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున డాక్టర్లు గోపీనాథ్తో, ఇతర డాక్టర్లు వచ్చి ఆదోని జిల్లా పోరాటానికి మద్దతు తెలిపారు. డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదోని నీ జిల్లా కోసం సాగిస్తున్న పోరాటం అమరావతి వరకు పాకాయని ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకుని ఆదోనిని జిల్లా చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆదోనిలో బుధవారం జరుగుతున్న బంధు కార్యక్రమంలో రాజకీయ పార్టీలన్నీ కూడా పాల్గొంటున్నాయి. రాజకీయ పార్టీలకతీతంగా ప్రజల నుంచే ఆదోని జిల్లా చేయాలన్న ఆకాంక్ష బయలుదేరే ఆందోళనకు దారితీసింది. ఎప్పుడైతే నంద్యాల జిల్లా చేయడం జరిగిందో అప్పటి నుండే ఆదోని ప్రజల్లో ఆదోని జిల్లా కావాలన్నటువంటి నిశ్చితమైన అభిప్రాయం



టిడిపి నేత ఉమాపతి మద్దతు కోరుతున్న జేఏసీ నాయకులు అశోకానంద రెడ్డి

కలిగింది. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆదోనిని జిల్లా చేయకుండా రాష్ట్ర నేతలు, స్థానిక నేతలు ఆదోని ని వెనుకపాటు చేసేలా చేశారని ప్రజల్లో తీవ్రమైన విమర్శలు ఉన్నాయి. ఆదోని నాయకులు గాని డివిజన్లో ఉన్న ఇతర నాయకులు గానీ ఆదోని జిల్లా కావాలన్నా డిమాండ్ను కనీసం ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకోవడం పైన ప్రజల నుంచి తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి సైతం శాసనసభల్లో జీరో అవర్లో మాత్రమే ఆదోని జిల్లా కావాలని అడగడం వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. చివరికి ఆదోని ప్రజలే స్వయంగా జిల్లా చేయాలనే ఉద్యమాన్ని తీసుకొని రావడంతో గత్యంతరం లేక రాజకీయ పార్టీ నాయకులంతా కూడా ఆదోని జిల్లా ఉద్యమానికి మద్దతు తెలిపే ముందుకు రావడంతో ఆదోని జిల్లా ఉద్యమం పూర్తిస్థాయిలో ముందుకు సాగడం జరుగుతుంది. నిరాహార దీక్షలు చేస్తూనే ఇప్పుడు బుధవారం రోజున ఆదోని బందుకు పిలుపునివ్వడంతో ప్రజలు స్వచ్ఛందంగానే బంద్కు మద్దతు తెలిపే స్థాయికి ఉద్యమం ఎదిగింది.



కేజిబివి విద్యారినులను అభినందిస్తున్న స్టేషన్ మాస్టర్

## జాతీయ స్థాయి ఆట్యా, పాట్యా పోటీలకు కేజిబివి విద్యార్థినులు

**కోసిగి, డిసెంబర్ 9 :**
కోసిగి కేజిబివి విద్యార్థినిలు తేజా నాయక్, ఎం, అమృత, దివ్యాలక్ష్మి,హర్షిత, అమృత జాతీయస్థాయి ఆట్యా, పాట్యా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శభనా అజ్మీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు సిటి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో జాతీయస్థాయి ఆట్యాపాట్యా జూనియర్ బాల బాలికల పోటీలకు వెళ్ళ నున్న కర్నూలు జిల్లా క్రీడా కారులు ఈ నెల 12 నుండి 14 వరకు చండిఘర్ లో జరగనున్న ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ చాంపియన్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కర్నూలు స్టేషన్ మాస్టర్ క్రీడాకారులను అభినందించారని క్రీడలు ఆడటం వల్ల లీడర్ సిప్ స్నేహ పూర్వకంగా మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరత్న మయ్య, వెంకటలక్ష్మి సుమంగళ, జయపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

**పెద్దకడబూరు, డిసెంబర్ 9 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్ బదిలీపై పార్లపల్లె గ్రామానికి బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్ ను మంగళవారం ఆర్టీఎస్ టీడీపీ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా శంకర్ నాయక్ సేవలు మరువలేనివని కొనియాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి కృషి చేశారన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఆదోని జిల్లా సాధన దీక్షలకు మద్దతు

### బిజెపి నేత గురురాజ్ దేశాయ్..

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 9:**
ఆదోని జిల్లా దీక్షలకు బిజెపి నేత గురురాజ్ దేశాయ్ మద్దతు తెలిపారు. నందవరంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి నేత గురురాజ్ దేశాయ్‌ని అదోని జిల్లా సాధన కమిటీ జెఎసి నాయకులు, జిల్లా విద్యాసంఘం నాయకులు కలిసి బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ మన ప్రాంతం అభివృద్ధి చెందడానికి అదోని జిల్లాగా ప్రకటించటం తప్ప వేరే మార్గంలేదని తెలిపారు. మన ప్రాంతంలో వలసలు నివారించాలన్నా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా కేంద్రబిందువు అదోని కాబట్టి ఆదోని జిల్లాగా ఏర్పడడానికి అన్ని సదుపాయాలు కలిగి ఉందన్నారు. ఆదోని జిల్లాకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. పార్టీ మద్దతుకూడా సంపూర్ణగా ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎల్‌సి కాలువ చైర్మన్ రామన్న గౌడ్, ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు అఫ్రిది, కృష్ణ, శేఖర్, రఘు, ఉదయ్, ఖాజా, అజిత్, ఆర్యన్, బిజెపి నాయకులు కె.శివ, డానియల్, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి నేత గురురాజ్ దేశాయ్‌ను కలిసిన ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు



# భూ వివాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

***2027 జనవరి నాటికి రీసర్వే 2.0 పూర్తి..***
***ఇక నుండి ఆలస్యం లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ ..***
***మంత్రి అనగాని సత్య ప్రసాద్..***

**అమరావతి, డిసెంబర్ 9**

ఎటు వంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రపందేశ్ ను తీర్చిదిద్దేంకు అవసరమైన అన్ని చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ పై సమీక్షా సమావేశం జరిగిందని, ఈ సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కృత్రిమ మేధ సహకారంతో రెవెన్యూ శాఖలో జీరో ఎర్రర్ ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. గతంలో 7,600 గ్రామాల్లో చేసిన రీ సర్వేలో జరిగిన తప్పులను ఈ ఏడాదిన్నర కాలంలో సరిదిద్దామన్నారు. రీ సర్వే 2.0 ను 2027 జనవరి నాటికి కల్లా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో రీ సర్వే ప్రహసనంలా మార్చారని, ఆ సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఆటో మ్యూటేషన్ ప్రారంభించామని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 1.74 లక్షల ఆటో మ్యూటేషన్ లు నమోదు అయినట్లు తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆన్ లైన్ లో ఆటో మ్యూటేషన్ జరిగి ఆయా డాక్యూమెంట్స్ రిజిస్ట్రర్ పోస్ట్ లో సదరు భూ యజమానికి చేరే విధంగా కార్యాచరణ రూపకల్పన చేశామన్నారు. కొత్త పాస్ పుస్తకాల జారీలో టెండర్ నిబంధనల కారణంగా ఆలస్యమౌతోందని, ఇక నుండి త్వరగా పాస్ పుస్తకాలు జారీ చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

ప్రత్యేకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఖాళీగా ఉన్న జేసీ పోస్టులను వారం రోజుల్లో భర్తీ చేయనున్నామన్నారు. రెవెన్యూ సమస్యలను ఏడాది కాలవ్యవధి లోగా పూర్తిగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్లపై బాధ్యత పెడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది కాలం పాటు వీరు రెవెన్యూ సమస్యల పరిష్కారంపైనే పని చేస్తారని చెప్పారు. 22ఏ జాబితాను క్లారిఫై చేసి ప్రభుత్వం, కోర్టులు జరిపిన వేలంలో కొనుకున్న భూములను ఆ జాబితా నుండి తొలగిస్తామని చెప్పారు. ఫ్రీహోల్డ్ భూముల రాష్ట్రంలో 36 లక్షల ఎకరాలు ఉండాలని, అయితే నేడు లెక్కలోకి వస్తుంది కేవలం 11లక్షల ఎకరాలు మాత్రమే అని అన్నారు. రెండు నెలల్లో ఫ్రీహోల్డ్ భూముల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు.

పేదలకు మంచి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి అనగాని అన్నారు. కులధృవీకరణ పత్రాలు ఆధార్ తో అనుసంధానం చేస్తున్నామన్నారు. 2.77కోట్ల కులధృవీకరణ పత్రాలు ఇప్పటి వరకు జారీ చేయడం జరిగిందన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 86 శాతం పరిష్కరించామని, మిగిలిన 14 శాతం త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రతి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్నామన్నారు.

## రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసే
# ప్రతి కార్యకర్తకు భరోసా

### మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి ..

**దువ్వూరు, నవంబర్ 9 :**
రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు భరోసాగా ఉంటామని మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. దువ్వూరులోని సివివి కళ్యాణ మండపంలో మండల కార్యకర్తల సమావేశం, గ్రామ కమిటీల నియామకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరు మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్కహామీ పూర్తిస్థాయిలో అమలు పరచలేదన్నారు. ఇందుకోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను తెలియజేయాలని తెలిపారు. మరో మూడు ఏళ్లలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అప్పుడు ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. కావున ప్రతి కార్యకర్త తమ వంతు కృషిగా ఈ మూడు సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలో ప్రస్తుతం ఇప్పుడు ఎవరైతే వైయస్ఆర్ సీపీని నమ్ముకుని ఉంటారో అటువంటి వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి , జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, వైసిపి నాయకులు


కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్న
మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి

రమణయ్య నాయుడు, చిరాకి భాష , దండు చెన్న రాయుడు, జెర్రీ హరికృష్ణ యాదవ్, బొంతపల్లి వెంకట సుబ్బారెడ్డి, నారుపల్లె అంకిరెడ్డి, యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి , సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, నారుపల్లె విజయభాస్కర్ రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి ,బుసా నారాయణరెడ్డి, యనమల రవీంద్రారెడ్డి, కాషా సుదర్శన్ రెడ్డి,జె. ఆనందరావు, జె. రవికుమార్, జె.రఘు, పల్లె రామయ్య, డి. నరసింహయ్య శెట్టి, శ్రీకాంత్ రాయల్, కడ్డీల నాగరాజు, కొట్టే మురళి, మండలంలోని గ్రామ పంచాయతీలకు చెందిన వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ సాంకేతిక పరిజ్ఞానానికి సహకరించండి

### జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లను కలిసిన టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష..

**ఉదయగిరి, డిసెంబర్ 9:**
వెనకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని సాంకేతిక పరిజ్ఞానంలో మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అందించాలని బిఎస్ఎన్ఎల్ టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష అన్నారు. మంగళవారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకొని వెళ్లగా త్వరలో బిఎస్ఎన్ఎల్ టవర్లకు పొజిషన్ హ్యాండ్ ఓవర్ ఆదేశాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పలు రెవెన్యూ సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తాటికొండ అనూష మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో దాదాపుగా 21 బిఎస్ఎన్ఎల్ టవర్లో మంజూరు అయ్యాయి. అయితే రెవెన్యూ అధికారుల ద్వారా టవర్లకు అవసరమైనటువంటి భూమి కేటాయింపు అందించడంలో పలు సమస్యలను స్థానిక పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లగా వారి ఇరువురు


జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసిన
టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష

సహాయ సహకారాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి టవర్లుకు భూమి కేటాయింపు పూర్తి చేసి అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మెట్ట ప్రాంత అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, బిఎస్ఎన్ఎల్ టీం మెంబెర్ మారినేని రామకృష్ణ, సీనియర్ నాయకులు మల్లంపాటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలను దర్శించుకున్న హంపీ పీఠాధిపతి
# విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి

**దువ్వూరు, డిసెంబర్ 9:**
దువ్వూరు మండల కేంద్రంలోని శ్రీ మరకత సహిత వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న హంపీ పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి, మంగళవారం దువ్వూరు అమ్మవారి శాలకు వచ్చిన విద్యారణ్య భారతి స్వామికి దువ్వూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మేళతాళలతో ఘన స్వాగతం పలికారు, ఆలయ అర్చకులు నరసింహ మూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా విరుపాక్ష విద్యారణ్య భారతి, ఆర్యవైశ్య సంఘం సబ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సబ్యులకు అశిర్వచనం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆరవేటి సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం సబ్యులు ఆర్యవైశ్య మహీళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.


అమ్మవారిశాలలో హంపి పీఠాధిపతి
విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి


కానిస్టేబుల్ ఎస్.పి మహబూబ్ బాషాను అభినందిస్తున్న డీఎస్పీ భావన

# జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ట్రాఫిక్ కానిస్టేబుల్ మహబూబ్ బాషా ఎంపిక

### డిఎస్పీ భావన ..

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 9 :**
ప్రొద్దుటూరు ట్రాఫిక్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్.పి మహబూబ్ బాష నవంబర్ 15, 16వ తేదీల్లో కాకినాడలో జరిగిన 14 వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పూమ్సే పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించి జాతీయ స్థాయిబోటీలకు ఎంపికైనట్లు డిఎస్పీ భావన తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియం లో జరుగు 14 వ జాతీయ స్థాయి తైక్వాండో పూమ్సే పోటీలకు ఎంపిక అయినారు. జాతీయ స్థాయి పోటిలకు ఎంపిక అయిన కానిస్టేబుల్ మహబూబ్ భాషాను ప్రొద్దుటూరు డిఎస్పీ భావన,ప్రొద్దుటూరు ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పతకంతో తిరిగిరావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం పట్ల స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# తిరుమల పరకామణి చోరీ కేసు చిన్నదా జగన్..

### డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్ , డిసెంబర్ 9:**

వైసిపీ ప్రభుత్వంలో చోటుచేసుకున్న తిరుమల పరకామణి చోరీ చాలా చిన్న విషయమని తేల్చి చెప్పడం వెనుక మాజీ ముఖ్యమంత్రి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి అంతరార్థం ఏమిటని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం బద్వేల్ ఎన్జీవో కాలనీ మంచూరు నూతన నివాసం తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రెండేళ్ల క్రితం వైసిపీ హయాంలో చోటుచేసుకున్న తిరుమల పరకామణి చోరీ చాలా చిన్న విషయమని చెప్పడం జగన్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. అప్పట్లోనే ఈ వ్యవహారంపై ఒకరు పిర్యాదు చేశారని గుర్తు చేసారు. ఈ విషయమై నాటి వైసిపీ ప్రభుత్వం పెద్దలు కలుగచేసుకొని ఎక్కడ చెడ్డపేరు వస్తుందో అని ముందుగా ఆలోచించి లోక్ అదాలత్ లో పిర్యాదుదారుడుకి, చోరీకి పాల్పడిన వ్యక్తికి మధ్య రాజీ కుదిర్చి వ్యవహారాన్ని క్లోజ్ చేశారని అన్నారు. కానీ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్ళీ ఈ పరకామణి వ్యవహారం బయటకు వచ్చిందని అన్నారు. ఈ క్రమంలోనే పిర్యాదు దారుడి యొక్క శవం రైలు పట్టాలు దగ్గర దొరకడం, చోరీకి పాల్పడిన తిరుమల ఉద్యోగి రవికుమార్ తప్పు జరిగిందని మీడియా ముందుకు వచ్చి ఒప్పుకోవడం దేనికి నిదర్శనమని అడిగారు. సాక్ష్యాత్ చోరీకి పాల్పడిన తిరుమల ఉద్యోగి రవి కుమార్ అనే వ్యక్తే తప్పు చేశానని అందుకు ప్రాయశ్చిత్తంగా తన ఆస్తిలో 90 శాతం దేవుడికి దక్షిణం రూపంలో అందజేస్తానని చెప్పిన విషయం జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. తప్పు చేశానని ఆయనే ఒప్పుకున్నప్పుడు జగన్ రెడ్డి ఎందుకు కంగారు పడుతున్నారని అన్నారు. ఇంతా జరిగినా సొంత మీడియా ముందుకు వచ్చి గంటలకొలది ప్రెస్ మీట్లు పెట్టి చోరీ చాలా చిన్నదని వితండవాదం చేస్తున్నారని అన్నారు. అంటే ఇదంతా మీకు తెలిసే జరిగిందా, జగన్ రెడ్డి అని అడుగుతున్నామన్నారు. వేల కోట్ల రూపాయలు దోచుకొనే వారికి ఇది చిన్న విషయం కావచ్చు కానీ పవిత్ర పుణ్య క్షేత్రంలో ఇలా జరగడం దేనికి సంకేతమని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రశ్నించారు.

# అనధికార లేఅవుట్‌లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకోండి

### అనుమతి కంటే అధికంగా నిర్మాణాలు చేసుకున్న వారికీ అవకాశం..
### క్షేత్రస్థాయిలలో మండల, మున్సిపల్ అధికారులచే అవగాహన..
### అనధికార నిర్మాణాలపై గ్రామ/వార్డు స్థాయి, టౌన్‌ప్లానింగ్‌చే నిఘా..
### అవకతవకలు పాల్పడితే ఎంతటివారైనా చర్యలు తప్పవు..
### పీకేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు..


**మదనపల్లె, డిసెంబర్ 9 :**
పలమనేరు, కుప్పం మదనపల్లె, పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీలలో 2025 జూన్ 30 తేదికి మునుపు అనధికార లేఔట్లలోని ప్లాట్లు నిర్దేశిత అపరాధ రుసుం, 7శాతం ఖాళీ స్థలం ఖరీదు చెల్లించి క్రమబద్ధీకరించు కోవడానికి ఉత్తర్వులు జారీ చేశారని పలమనేరు, కుప్పం మదనపల్లె అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ బీఆర్ సురేష్‌బాబు వెల్లడించారు. అనధికార లేఅవుట్‌లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి, ఇదివరకే ప్లాన్ అప్రూవల్ చేసుకుని, అనుమతి కంటే ఎక్కువ ఫ్లోర్ నిర్మాణాలు చేసుకున్న వారి ఇళ్ళను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. వీటిపై గ్రామ, వార్డు సచివాలయాల క్షేత్రస్థాయి నుంచీ మండల, మున్సిపల్ అధికారులచే పట్టణ, గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 1985 తర్వాత అనధికార నిర్మాణాలపై గ్రామ/వార్డు స్థాయి ప్లానింగ్, సర్వే సెక్రటరీలు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ స్థాయి అధికారుకు నిఘా వేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అవకతవకలు పాల్పడితే.. ఎంతటివారు అయినా చర్యలు తప్పవని పీకేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం మదనపల్లె జిల్లా కేంద్రం పీకేఎం ఉడా కార్యాలయంలో మదనపల్లె, పలమనేరు, కుప్పం, బి.కొత్తకోట మున్సిపల్ అధికారులు, ఛైర్మన్‌లు, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ళ విద్యాసాగర్, తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త కోపూరి మల్లికార్జున నాయుడు, పీకేఎం ఉడా కార్యాలయ సెక్రటరీ పీఆర్ మనోహర్‌లతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీకేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బీఆర్ సురేష్‌బాబు మాట్లాడారు.. అర్జీదారులు ఎల్ఆర్ఎస్ పోర్టల్ http://lrsdtcp.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలన్నారు. దీంతో పాటు మొత్తం అపరాధ రుసుములో 50శాతం


మీడియాతో మాట్లాడుతున్న
పీకేఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బీఆర్ సురేష్‌బాబు

చెల్లించాలని తెలిపారు. అనధికారి లేఔట్లలో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకునేవారు, అనధికార లేఔట్ మొత్తం క్రమబద్దీకరణ చేసుకునే వారి స్థలం 2025 జూన్ 30తేదీ కంటే మునుపు రిజిస్ట్రేషన్ జరిగి ఉండాలని వివరించారు. నిర్దేశిత గడువులోపు అనగా 2026 జనవరి 23తేదీ లోపు క్రమబద్ధీకరణకు దరఖాస్తు పాటు చెల్లించాల్సిన 14శాతం రుసుములో 50శాతం మినహాయింపు ఇస్తూ.. కేవలం 7శాతం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. దీని ద్వారా భవన నిర్మాణాలకు అనుమతులు, బ్యాంకు రుణ సదుపాయం, భవిష్యత్తులో ఆ స్థలం అమ్ముకోవడానికి న్యాయబద్ధంగా అమ్ముకోవడానికి అవకాశం, క్రమబద్ధీకరించుకోబడినబ స్థలానికి చట్టపరమైన భద్రత వస్తుందన్నారు. పీకేఎం ఉడా కార్యాలయంలో అనుమతించబడిన లైసెన్స్ సర్వేయర్లు, ఇంజనీర్లు, స్ట్రక్చరల్ ఇంజనీర్లు, ఆర్కిటెక్చర్‌లచే అనధికార లేఔట్లలోని స్థలాలకు ప్లాన్‌లు తయారుచేసి, అపరాధ రుసుములో 50శాతం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2026 జనవరి 23లోపు క్రమబద్ధీకరణ చేసుకోని అనధికార లేఔట్‌ల స్థలాలను భవిష్యత్తులో ఏ విధమైన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరగదని, అనధికార నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యల ద్వారా ఏలాంటి నోటీసులు లేకుండా కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా క్రమబద్ధీకరణ చేసుకోని అన్ని లే-ఔట్‌ల ప్లాట్ల వివరాలను అమ్మకం, కొనుకోలుకు వీలులేకుండా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో నిషేధిత భూములుగా గుర్తించడం జరుగుతుందని వెల్లడించారు.

**అనధికారికంగా డబ్బులు వసూళ్ళు చేస్తే చర్యలు తప్పవు ఛైర్మన్ సురేష్‌బాబు హెచ్చరిక ..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్దీకరణ పథకం సజావుగా నిర్వహించాలని, ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అవకతవకలు అక్రమ వసూళ్ళకు పాల్పడితే ఎంతటి వారు అయినా చర్యలు తప్పవని పలమనేరు కుప్పం మదనపల్లె అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ బీఆర్ సురేష్‌బాబు హెచ్చరికలు చేశారు. గ్రామ వార్డు స్థాయిలలో ఈ పథకం అమలు కావడానికి గ్రామ వార్డుస్థాయిలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. 100శాతం అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం అమలు చేయాలని పీకెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బీఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. వాళ్ళు తెలుసు.. వీళ్ళు తెలుసు.. అంటూ అక్రమాలకు, అక్రమదారులలో అనధికార లేఅవుట్లను, అనుమతి పొందిన ప్లాన్ అప్రూవల్ లేకుండా అనధికంగా నిర్మాణాలకు సహకరించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్దీకరణకై కరపత్రాలను ఆవిష్కరిస్తున్న
పీకేఎం ఉడా ఛైర్మన్, మున్సిపల్ కమీషనర్, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ తదితరులు

# బిఎస్ఎన్ఎల్ టవర్లకు స్థలం కేటాయించండి

***వినతిపత్రం అందించిన టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష మారినేని..***

**ఉదయగిరి(వరికుంటపాడు), డిసెంబర్ 9 :**
నెల్లూరు జిల్లామెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సిగ్నల్ సమస్యను అధిగమించేందుకు మరో అడుగు పడనుంది. టెలికాం చైర్మన్ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న సిగ్నల్ సమస్యను ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. ఎమ్యెల్యే ఆదేశాలతో టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష నియోజకవర్గంలో ఏ ఏ ప్రాంతాలలో అవసరమందో గుర్తించి, వాటి మంజూరు దశగా పని చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 21 బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటుకు కావలసిన స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో తహసిల్దార్లతో సమావేశం కూడా నిర్వహించారు. అయినప్పటికీ స్థలం కేటాయింపు లో ఉన్న సమస్యలను అధిగమించేందుకు, త్వరితగతిన భూ కేటాయింపు జరిపేందుకు బిఎస్ఎన్ఎల్ టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ త్వరలోనే బిఎస్ఎన్ఎల్ టవర్లకు పొజిషన్ హ్యాండ్ ఓవర్ ఆదేశాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాటికొండ అనూష మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో దాదాపుగా 21 బిఎస్ఎన్ఎల్ టవర్ ను పూర్తిస్థాయి అనుమతులు వచ్చాయి. అయితే రెవెన్యూ అధికారుల ద్వారా టవర్లకు అవసరమైనటువంటి భూమి కేటాయింపు అందించడంలో కొంత ఆలస్యం జరుగుతుందని ఈ విషయాన్ని స్థానిక పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లగా వారి ఇరువురు సహాయ సహకారాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని త్వరలోనే పూర్తిస్థాయి టవర్లుకు భూమి కేటాయింపు పూర్తి చేసి అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మెట్ట ప్రాంత అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బిఎస్ఎన్ఎల్ టీం మెంబెర్ మారినేని రామకృష్ణ, సీనియర్ నాయకులు మల్లంపాటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.


జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు బొకే అందిస్తున్న
టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష



ప్రధానోపాధ్యాయులతో సమావేశమైన ఎంఇఓ శ్రీధర్

### ఎమ్మెల్యే రాజు దాతృత్వం

## పదవ తరగతి విద్యార్థుల ఫీజు చెల్లింపు

***43875 మందికి లబ్ధి..ఎంఇఓ శ్రీధర్..***

**రోళ్ల, డిసెంబర్ 9 :**
మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను విద్యపరంగా ప్రోత్సహించడానికి విద్యార్థులందరికీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పరీక్ష ఫీజు (43,875 మందికి) చెల్లించారని ఎంఇఓ శ్రీధర్ తెలిపారు. మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వారిగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు చెల్లించిన వివరాలిలా వున్నాయి. రోళ్ల ఉన్నత పాఠశాలలో 99 మంది విద్యార్థులకు 12375 రూపాయలు చెల్లించగా హెూట్టేబెట్టా ఉన్నత పాఠశాలలో 22 మంది విద్యార్థులకు 2750 రూపాయలు. ఎచ్ టి హళ్లి పాఠశాలలో చదువుతున్న 22 మంది విద్యార్థులకు 2750 రూపాయలు చెల్లించారు. అదేవిదంగా అలుపనపల్లి పాఠశాలలో 49 మంది విద్యార్థులకు 6125 రూపాయలు. రత్నగిరి పాఠశాలలో 45 మంది విద్యార్థులకు 5625 రూపాయలు. ఎం. రాయపురం పాఠశాలలో 27 మంది విద్యార్థులకు 3375 రూపాయలు. బిజి హళ్లి పాఠశాలలో 11 మంది విద్యార్థులకు 1375 రూపాయలు. కాకి ఉన్నత పాఠశాలలో 21 మంది విద్యార్థులకు 2625 రూపాయలు. చెల్లించినట్లు ఎం ఇ ఓ శ్రీధర్ వివరించారు. ఇదివరకే నియోజకవర్గ స్థాయిలో డీఎస్సీ మొదలగు పోటీ పరీక్షలకు కూడా శిక్షణా కార్యక్రమాలను ప్రోత్సహించారు. విద్యార్థులను భవిష్యత్తులో కూడా విద్య పరంగా ప్రోత్సహించడానికి ఆలోచనలు చేస్తున్నారు. కావున విద్యార్థులందరూ కష్టపడి పోటీపరీక్షలకు చదివి మంచి ఉన్నత స్థాయికి చేరి, నియోజకవర్గాన్ని ఉన్నత స్థాయిలో ఉంచాలని ఎమ్మెల్యే ఆశిస్తున్నారని తెలిపారు.

## నడింపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**సోమందేపల్లి, డిసెంబర్ 9 :**
సోమందేపల్లి మండల పరిధిలోని కేతగానిచెరువు ,నడింపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కంది పంటను మండల వ్యవసాయ అధికారి విజయభారతి పరిశీలించచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన కంది పంట ప్రస్తుతం కాయ దశలో ఉందన్నారు. కాయ ఈగ ఆశించి కాయలోపలే ఉండి గింజను తినేసి చాలా నష్టపరుస్తుందన్నారు. గింజ గట్టి పడే దశలో మోనోక్రోటోఫాస్ 1.6 ఎం.ఎల్ లేదా డైమిథోయేట్ 2 ఎంఎల్ లేదా ప్రొఫినోపాస్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.మరుకా మచ్చల పురుగు నివారణకు క్లోరో పైరిపాస్ 2 ఎం ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. రబీలో సాగు చేసిన, చేయబనున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అలేఖ్య, విఎస్ఏ నరేంద్ర, అంజి, రామాంజినేయులు, ఇరు గ్రామాల రైతులు, పాల్గొన్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి విజయభారతి



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కంది పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి విజయభారతి

## విద్యార్థులను రాజకీయాలకు దూరం చేసేందుకే ప్రభుత్వం కొత్త జీవో

***వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ..***
***ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా..***

**అనంతపురం, డిసెంబర్ 9 :**
విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. నగరంలో అంబేద్కర్ విగ్రహం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ"విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు.ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా,ఇలాంటి అనేక అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు,ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు.విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్కులర్ ఎవరికోసం ఎవరి బాగో కోసం తీసుకువచ్చారు తెలపాలని డిమాండ్ చేశారు.. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుళ్లాయిస్వామి,యనమల నరేష్,గిరి,వీరేంద్ర ప్రసాద్, వేమన,సురేష్ యాదవ్,టిపి రామన్న, అబ్దుల్ ఆలం,కేశవ కుమార్, నరసింహ,అనిల్ కుమార్, హనుమంతు రాయుడు, ఓబులేష్ వినోద్, భీమేష్ ప్రతిభా భారతి చరణ్ చందు మంజు ఉమా మహేష్ శివ విజయ్ హిరణ్య రోహిత్ సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కేజీబీవీ పాఠశాలల్లో ఆహార నాణ్యత తనిఖీ

### చిన్న తప్పులు వదిలేస్తున్నాం..
### పునరావృతం అయితే చర్యలు తప్పవు..
### రాష్ట ఆహార భద్రత సంఘం సభ్యురాలు గంజిమల దేవి..

**ముదిగుబ్బ, డిసెంబర్ 9:**
మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర ఆహార భద్రత సంఘ సభ్యురాలు గంజిమల దేవి ఆకస్మికంగా సందర్శించారు. వంటగది నుండి విద్యార్థినుల విశ్రాంతి గదుల వరకు అన్ని విభాగాలను పరిశీలించారు. చలి తీవ్రత ఉన్నందున అందరికీ దుప్పట్లు ఉన్నాయా, వసతి, భోజనం, నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా, ఏవైనా సమస్యలుంటే చెప్పాలని విద్యార్థులను ప్రశ్నించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న కూరగాయలు, పప్పుదినుసులు, నిత్యావసర పదార్థాల నాణ్యతను పరిశీలించారు. నాసిరకం సరుకు కనిపిస్తే వెంటనే వెనక్కి పంపాలని ఎస్ఓకు సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన ఆహారమే అందాలని, అందులో ప్రభుత్వం రాజీ పడదు అని స్పష్టం చేశారు. పరిశీలనల సమయంలో కొన్ని చిన్న పొరపాట్లు గమనించిన ఆమె, వాటిని ఈసారి వదిలేస్తున్నామని, కానీ పునరావృతం అయితే వంట సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ముదిగుబ్బ కేజీబీవీ పాఠశాలలో వంట నాణ్యతను పరిశీలిస్తూ సూచనలు ఇస్తున్న అధికారులు



గర్భిణీలకు సీమంతం నిర్వహిస్తున్న అధికారులు

**కేజీబీవీలోనే గర్భిణీలకు సీమంతం..**
ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలోనే గర్భిణీలకు సాంప్రదాయ పద్ధతిలో సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజిమల దేవి, ఎంపీడీవో శకుంతల, ఏజిసిడిఓ అనిత కలిసి గర్భిణీలను ఆశీర్వదిస్తూ పండ్లు, పలహారాలు, పూలు, చీర, పౌష్టికాహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రాజేంద్ర, ముదిగుబ్బ ఇన్‌చార్జ్ తహసీల్దార్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

### కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన ఏపిడాస్కాక్ చైర్మన్ గడుపుటి నారాయణస్వామి..
### టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్‌తో కలిసి పర్యటన
### బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి..

**ముదిగుబ్బ, డిసెంబర్ 9:**
ఆంధ్రప్రదేశ్ వికలాంగులు, వృద్ధ పౌరుల సహాయక కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణస్వామి మంగళవారం ముదిగుబ్బ మండలంలో విస్తృతంగా పర్యటన నిర్వహించారు. రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌ల నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణుల స్పందన వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆయనతో కలిసి పాల్గొన్నారు. దొరిగల్లు పంచాయతీ నుంచి మొదలుపెట్టిన చైర్మన్ ముదిగుబ్బ టౌన్ పరిధిలోని పలు కీలక బూత్‌లను ఒక్కొటిగా పరిశీలించారు. ప్రతి బూతులో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, తిరుగుబాటు సమస్యలు, స్థానికంగా అవసరమైన ఏర్పాట్లపై సమగ్రంగా విచారణ చేశారు. అనంతరం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన నారాయణస్వామి, బూత్ స్థాయిలో టీడీపీని మరింత బలపరచడానికి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను సమయానికి గుర్తించి, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయడం ద్వారా పార్టీపై నమ్మకం పెరుగుతుందని చెప్పారు. "కార్యకర్తలు పార్టీకి బలమైన కంచుకోటని మీ కృషి, మీ సమన్వయం, మీ అంకితభావమే విజయం నిర్ధారిస్తుంది" అని నారాయణస్వామి అన్నారు.
అదేవిధంగా స్థానిక కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు, సూచనలు ఓపికగా విని, వాటిని పై స్థాయికి తీసుకెళ్లేందుకు చైర్మన్ హామీ ఇచ్చారు. పర్యటనలో తుమ్మల మనోహర్, స్థానిక టీడీపీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చైర్మన్ పర్యటనతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.



వికలాంగులు, వృద్ధ పౌరుల కార్పొరేషన్ చైర్మన్‌తో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్



వికలాంగులు, వృద్ధ పౌరుల కార్పొరేషన్ చైర్మన్‌తో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

### ఏపీటి ఎఫ్ డిమాండ్ ..

**రోళ్ల, డిసెంబర్ 9 :**
ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించేలా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు కృషి చేయాలని, ఏపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనంకి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు యంజారప్ప డిమాండ్ చేసారు. సభ్యత్వ నోమోదులో భాగంగా వారు మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు.సాయంత్రం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు. సమావేశంలో వారు మాట్లాడుతూ, వెంటనే పి ఆర్ సి కమిటీ వేసి 30 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని, పి ఆర్ సి డి ఎ,బకాయిలు చెల్లించాలని, గత సంవత్సరం 10 వ తరగతి వందరోజుల కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులకు సీసీఎల్ ముంజూరు చేయాలనీ వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ఏపీటిఎఫ్ మండల అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు శ్రీనివాసులు, చంద్రబాబు, గట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



సభ్యత్వ నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు కొనంకి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు యంజారప్ప

## వలంటీర్ టీచర్లకు ఉల్లాస్ అక్షరాంధ్ర శిక్షణ

**నల్లమాడ, డిసెంబర్ 9:**
ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్లకు మంగళవారం నల్లమాడ మండల సమాఖ్య సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ, మండలంలో ఈ ఏడాది 1907 మంది నిరక్షరాస్యులను గుర్తించామన్నారు. వారిని డిఆర్‌డిఏ, డ్వామా సహకారంతో ఫిబ్రవరి 2026 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. మార్చి నెలలో ఫైనల్ పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తిస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని తెలిపారు. అనంతరంఅక్షరాంధ్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు సుధాకర్, ఏపీఎం గోపాల్, సీసీలు, అకౌంటెంట్లు, ఆనిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అక్షరాంధ్ర వలంటీర్లు పాల్గొన్నారు.




అక్షరాంధ్ర పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం



అక్షరాంధ్ర పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం



పదవ తరగతి విద్యార్థులు రాస్తున్న స్లిప్ టెస్ట్‌ను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

## పాఠశాల సందర్శన

***మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ..***

**రోళ్ల, డిసెంబర్ 9 :**
మండలంలోని రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు రాస్తున్న గణితం స్లిప్ టెస్టును పరీక్షించారు. విద్యార్థులు గైర్హాజరు కాకూడదని తప్పనిసరిగా ఉదయం 8 గంటలకల్లా పాఠశాలకు హాజరు కావాలని ప్రతిరోజు రాత్రి 10, వరకు చదువుకోవాలని సూచించారు.



సీనియర్ జర్నలిస్టు వడ్ల మల్లికార్జున వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

## సీనియర్ జర్నలిస్టు వడ్ల మల్లికార్జున మొదటి వర్ధంతి

***ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నదానం..***

**అనంతపురం, డిసెంబర్ 9 :**
జీవితం మొత్తం కమ్యూనిస్టు సిద్ధాంతాలతో నిబద్ధతతో బ్రతికిన వ్యక్తి వడ్ల మల్లికార్జున అని మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు, సీనియర్ జర్నలిస్టు వడ్ల మల్లికార్జున ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు తిరుపతయ్య, రంగారెడ్డి అధ్యక్షతన అనంతపురం సర్వజన వద్ద పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రి వద్ద వడ్లమల్లికార్జున చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఒక మారు మూల గ్రామం నుంచి వచ్చి..విద్యార్థులు, ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి వ్యక్తి వడ్ల మల్లికార్జున అన్నారు. ఏఐఎస్ఎఫ్ లో అనేక ఉద్యమాలు చేయడమే కాకుండా ప్రజా గాయకుడిగా ఎంతో మందిని కదిలించారన్నారు. జర్నలిస్టుగా కూడా సుదీర్ఘకాలం పని చేశారన్నారు. ఒక ఎమ్మెల్యే పీఏగా పని చేసి కూడా సెంటు భూమి సంపాదించుకోలేదన్నారు. జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేసిన వడ్ల మల్లికార్జున నేటి తరానికి కచ్చితంగా స్ఫూర్తిగా నిలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ %జూ×జూఖీ% నాయకులు పతకమూరు నాగరాజు, శంకర్ రెడ్డి, ప్రొఫెసర్ పుల్లారెడ్డి, అప్పస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జర్నలిస్టు రేపటి రామాంజనేయులు, లాయర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్టు వడ్ల మల్లికార్జున వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

## జిల్లా వ్యాప్తంగా శక్తి టీంల అవగాహన సదస్సులు

**అనంతపురం, డిసెంబర్ 9 :**
జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్ మరియు తాడిపత్రి సబ్ డివిజన్ల పరిధుల్లో శక్తి టీంల అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా సబ్ డివిజన్ల పరిధుల్లోని గ్రామాలు, విద్యా సంస్థలకు వెళ్లి వివిధ అంశాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా సురక్ష వెహికల్ ను తీసికెళ్లి కూడా సైబర్ నేరాలకు సంబంధించిన వీడియోలను ప్రజలు/విద్యార్థులకు చూయించారు. ముందు జాగ్రత్తలు, అప్రమత్తతతో ఎలా సైబర్ నేరాలను దూరం చేయవచ్చో వివరించారు. శక్తి యాప్ డౌన్‌లోడ్, యాప్ ఉపయోగాలను వివరించారు. మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డయల్ 100/112,1098,181 నంబర్ల ఉపయోగాల గురించి వివరించారు. ఫేక్ ఫోన్ కాల్స్, బ్యాంకుల నుండి ఫోన్ కాల్స్, సైబర్ నేరాలు. ఎటిఎం మోసాల గురించి అవగాహన కల్పించారు.




# చిరు శత్రువునైనా క్షమిస్తారు

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు. భోళా శంకర్ తర్వాత కొంత విరామం తీసుకున్న ఆయన, ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. అందులో భాగంగా దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మనశంకర వరప్రసాద్ గారు' సినిమా ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా రిలీజ్ అవ్వనున్నట్టు సమాచారం.చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబో మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్ లో నటించబోతున్నారట. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్లా' పాటకు అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమా వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను బయట పెట్టారు. గతంలో చిరంజీవితో మరో సినిమా చేయాల్సి ఉందని, అయితే డేట్స్ సమస్యల వల్ల ఆ సినిమా జరగలేదని చెప్పారు.అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. 'అనవసరంగా డిలే అవుతుండడంతో, చిరంజీవి గారికి చెప్పకుండా నేనే వెళ్లిపోయా. సడన్‌గా ప్రాజెక్ట్ నుండి జంప్ అయ్యాను'అని అనిల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. దీనిపై యాంకర్ ప్రేమ 'మిమ్మల్ని క్షమించి మళ్లీ మీతో సినిమా చేస్తున్నారా?' అని అడగగా, అనిల్ స్పందిస్తూ 'అదే చిరంజీవి గారి గొప్పతనం. అతడు సినిమాను చాలా ప్రేమిస్తాడు. టెక్నీషియన్స్ కూడా గౌరవిస్తాడు. మొదటిసారి కలిసిన రోజే ఈ కుర్రోడిలో ఏదో ఒక విషయం ఉంటుంది అన్న ఫీల్ వచ్చేసిందని చిరు చెప్పేవారు" అని వెల్లడించారు.
ఇక అనిల్ మాట్లాడుతూ.. 'నేను కూడా చిరంజీవి గారితో సినిమా చేయాలని సంక్రాంతి వస్తున్నాం సినిమా సక్సెస్ అయిన తర్వాత మెగాస్టార్ ను కలిసాను. మీతో సినిమా చేయాలి సార్.. కచ్చితంగా ఈసారి సినిమా చేస్తా. ఎలాంటి కోపం లేకుండా చాలా ఎక్సైట్ మెంట్ తో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. చిరంజీవి గారి దగ్గర ఎలాంటి కోపం ఉండదు. వేరే హీరో అయితే మనసులో పెట్టుకునేవారేమో.. కానీ చిరంజీవి గారు మాత్రం అలా కాదు. నాలుగు తరాలను చూసిన మెగాస్టార్ అయినా.. ఇప్పటికీ అందరినీ ప్రేమతో చూస్తారు. శత్రువుకు కూడా పాజిటివ్‌గా స్పందిస్తారు. ఆ ఓపికే ఆయన గ్రేట్‌నెస్." అంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.



# మార్చిలో సినిమాల పండుగ




2025 క్లైమాక్స్‌లో ఉన్నాం. ఈ యేడాది జయాపజయాల జాబితా సిద్ధం అవుతోంది. ఈలోగా 2026 ప్రణాళికలు కూడా పటిష్టంగా తయారవుతున్నాయి. 2026 సంక్రాంతికి ఎలాంటి సినిమాలు వస్తున్నాయి అనేదానిపై ఓ స్పష్టత వచ్చేసింది. సంక్రాంతి తరవాత వేసవి సీజన్ చాలా కీలకం. ముఖ్యంగా మార్చి నుంచే హవా మొదలైపోతుంది. ఐపీఎల్ సీజన్ రసవత్తరంగా మారకముందే సినిమాల్ని విడుదల చేయడం మంచిదన్నది నిర్మాతల ఉద్దేశ్యం. అందుకే మార్చి పై గట్టిగా గురి పెడుతున్నారు. 2026 మార్చిలో భారీ సినిమాలు రాబోతున్నాయి. ఈనెలని టార్గెట్ చేస్తూ టాలీవుడ్ లో చాలా సినిమాలు రెడీ అవుతున్నాయి. రామ్ చరణ్ 'పెద్ది' మార్చి ఆఖరి వారంలో తీసుకొద్దామనుకొంటున్నారు. మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలన్నది ప్లాన్. సరిగ్గా అదే సమయానికి నాని 'పారడైజ్'ని తీసుకొద్దానుకొంటున్నాడు. ఈ రెండు సినిమాలూ ఒక రోజు వ్యవధిలో రావాల్సివుంది. అయితే.. 'పెద్ది' రిలీజ్ ఖాయమైపోతే.. పారడైజ్ ఓ వారం వెనక్కి లేదా ముందుకు వెళ్లే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ %-%ఉస్తాద్ భగత్ సింగ్%-% చిత్రాన్నీ మార్చిలోనే విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. చిత్రీకరణ కూడా దాదాపుగా పూర్తయ్యింది. కాబట్టి.. విడుదలకు ఎలాంటి ఢోకా లేనట్టే. ఈరోజు నుంచే ప్రమోషన్స్ కూడా మెల్లగా మొదలెడతారు. ఫస్ట్ సింగిల్ పలకరించడానికి సిద్ధంగానే వుంది. మరోవైపు కన్నడ నుంచి 'టాక్సిక్' కూడా మార్చిలోనే విడుదల చేయాలని ఫిక్సయ్యారు. యష్ నటించిన సినిమా ఇది. తన నుంచి వచ్చిన 'కేజీఎఫ్', 'కేజీఎఫ్ 2' తెలుగులో ఎంతటి ప్రభావాన్ని చూపించాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాతలు తాజాగా ప్రకటించారు. మొత్తానికి మార్చిలో ప్రతీ వారం ఓ భారీ సినిమా పలకరించడం ఖాయం. ఏప్రిల్, మేలలో కూడా ఇదే జోరు కొనసాగించే అవకాశం ఉంది. రెండు మూడేళ్లుగా సమ్మర్ సీజన్‌ని టాలీవుడ్ సరిగా వాడుకోలేదు. ఈసారి మాత్రం ఆ తప్పు చేయకపోవొచ్చు.

# అఖండ విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహించారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ అగిపోయింది.14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ.28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్. ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది . ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

# మోగ్లీ డైరక్టర్‌కి అండగా సాయి ధరమ్

బాలకృష్ణ 'అఖండ 2' అనుకున్న టైమ్ రిలీజ్ అయి ఉంటే ఈ వారం దాదాపు 15 కొత్త సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యేవి. అయితే అఖండ 2 మూవీ అనూహ్యంగా వాయిదా పడడం, రిలీజ్ డేట్ పై ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఈ వారం సినిమాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. అందులో సుమ కుమారుడు రోషన్ హీరోగా నటించిన మోగ్లీ కూడా ఉంది. కలర్ ఫొటోతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. చాలా రోజులుగా కష్టపడి తెరకెక్కించిన మోగ్లీ సినిమా వాయిదా పడే అవకాశాలుండడంతో ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. కలర్ ఫొటో, మోగ్లీ ఈ ఈ రెండు సినిమాలకు సంబంధించి రెండు కామన్ పాయింట్స్ ఏంటంటే.. 1. అంతా సవ్యంగానే జరుగుతోందని అనుకుంటే.. విడుదల విషయంలో దురదృష్టం ఎదురవడం. 2. నేను. నాదే 'బ్యాడ్‌లక్' అనుకుంటున్నా.. 'డైరెక్టెడ్ బై సందీప్‌రాజ్' అని సిల్వర్ స్క్రీన్ పై నా పేరు చూసుకోవాలన్న కల రోజు రోజుకూ కష్టతరమవుతోంది. . రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, డీవోపీ మారుతి, మ్యూజిక్ డైరెక్టర్ కాల భైరవ.. ఇలా అంకిత భావం ఉన్న ఎంతోమంది కష్టంతో 'మోగ్లీ' రూపొందింది. వారి కోసమైనా ఈ సినిమా విషయంలో మంచి జరగాలని ఆశిస్తున్నా' అని తన ఆవేదనకు అక్షర రూపమిచ్చారు సందీప్ రాజ్. కాగా సందీప్ ట్వీట్‌పై మెగా హీరో సాయి దుర్గాతేజ్‌స్పందించారు. 'డియర్ సందీప్.. మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఊహించని విధంగా దక్కుతుంది. ధైర్యంగా ఉండండి. మీ విషయంలో మీరు గర్వపడండి. చివరకు సినిమా గెలుస్తుంది' అని సందీప్ కు భరోసా ఇచ్చాడు సాయి దుర్గాతేజ్. ఇక బేబీ నిర్మాత ఎస్కేఎన్ స్పందిస్తూ.. 'డియర్ సందీప్.. జాతీయ అవార్డు చిత్రం 'కలర్ ఫోటో'లో మీరు ఒక భాగం. ఈ అడ్డంకులన్నీ తాత్కాలికం. దిగులు పడొద్దు. మీ కష్టాన్ని ప్రేక్షకులు గుర్తిస్తారు, మద్దతు ఇస్తారు. ఆల్ ది బెస్ట్' అని విషెస్ చెప్పారు.




# సంక్రాంతికి నారీనారీ నడుమ మురారి




శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ అయ్యింది. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాని అనిల్ సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు. ఈ సినిమా రిలీజ్ టైం లాక్ చేశారు. ఈ సంక్రాంతికి జనవరి 14న సినిమా విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం %-% సాయంత్రం 5:49. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. ఈ సినిమా సాయంత్రం రిలీజ్ ని ఎంచుకుంది శర్వానంద్ నటించిన శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాలు జనవరి 14న విడుదలయ్యాయి. ఆరకంగా ఈ సినిమాకి పాజిటివ్ సెంటిమెంట్ వుంది. ఈ పండుగకి చాలా పోటీ వుంది. పండగ చివర్లో సినిమాకు కాస్త పోటీ తగ్గుతుంది, సెలవలు కూడా మిగిలే ఉంటాయనే ఆలోచనలో వుంది టీమ్. అందుకే సాయంత్రం ఆటలతో సినిమా మొదలుపెడుతున్నారు. రామ్ అబ్బరాజు మంచి ఫ్యామిలీ టచ్ వున్న సినిమాలు తీసే దర్శకుడు. సామజవరగమన చిత్రానికి పని చేసిన నందు భాను ఈ టీమ్ లోనూ ఉన్నారు. ఇది పక్కాగా పండగకి రావాల్సిన సినిమా అని దర్శక నిర్మాతల నమ్మకం. అందుకే ఇంతపోటీలోనూ కూడా వదులుతున్నారు.

# ఉస్తాద్' పాటలపై ఫ్యాన్స్ ఆసక్తి




పవన్ కల్యాణ్ తో దేవిశ్రీ ప్రసాద్ కాంబో ఎప్పుడూ మిస్‌ఫైర్ కాలేదు. 'జల్సా' పాటలన్నీ సూపర్ హిట్టే. 'గబ్బర్ సింగ్' అయితే.. ఇక చెప్పాల్సిన పనిలేదు. 'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమా ఫ్లాప్ అయినా, ఆల్బమ్ మాత్రం నిరుత్సాహ పరచలేదు. ఇప్పుడు మరోసారి వీరి కాంబోని చూసే ఛాన్స్ దక్కింది. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తో. హరిష్ శంకర్‌కు మ్యూజిక్ విషయంలో మంచి టేస్ట్ వుంది. తన సినిమాల్లో పాటలన్నీ బాగుంటాయి. పైగా డీఎస్పీతో మంచి రాపో ఉంది. అందుకే 'ఉస్తాద్' లో పాటలెలా ఉంటాయో అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉస్తాద్ నుంచి ఫస్ట్ సింగిల్ గా 'దేఖ్‌లేంగే' రాబోతోంది. ఈరోజు ప్రోమో వదిలారు. 'స్టెప్పేస్తే భూకంపం' అనే హుక్ లైన్ తో ప్రోమో వదిలారు. ఆ కాసేపటి ప్రోమోకే పవన్ ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. పవన్ లుక్, గ్రేస్, డ్రస్సింగ్%ౌ% ఇవన్నీ ఫ్యాన్స్‌కి బాగా నచ్చేశాయి. పవన్ పై తన అభిమానాన్ని దేవిశ్రీ మరోసారి ఈ సినిమాతో చాటుకోబోతున్నాడని అనిపిస్తోంది. ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో కూడా %-%ఉస్తాద్%-% ఆల్బమ్ గురించి ప్రస్తావించాడు దేవిశ్రీ. ఈ సినిమాలో పాటలు అదిరిపోయాయని, తాను ఓ పాట చూశానని, వన్స్ మోర్ అనాలనిపించేలా ఈ పాటన్ని డిజైన్ చేశారని, పవన్ కూడా చాలా కాలం తరవాత స్టెప్పులేయాలన్న ఉత్సాహం చూపించారని చెప్పుకొచ్చాడు దేవి. బహుశా.. ఈ పాటలోనే పవన్ శ్రద్ధగా స్టెప్పులేశారేమో అనిపిస్తోంది. సాధారణంగా ఆల్బమ్ లోని ది బెస్ట్ సాంగ్ నే ఫస్ట్ సింగిల్ గా వదులుతుంటారు. ఈ ఆల్బమ్ లోని బెస్ట్ సాంగ్ కూడా ఇదే అనిపిస్తోంది. ఈనెల 13న పూర్తి పాట బయటకు రాబోతోంది. ఆ రోజు హైదరాబాద్ లో ఓ ఈవెంట్ నిర్వహించే ఛాన్స్ వుంది. మార్చిలో %-%ఉస్తాద్%-%ని రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు నిర్మాతలు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.